www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 170 | ఆదివారం, మార్చి 10 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476
క్విక్ టుడే తెలుగు దినపత్రిక

## 70 ఏళ్లలో చేయలేని పనులు

# పదేళ్లలో చేశా

- అభివృద్ధి కోసమే నా నిరంతర తపన
- ఈశాన్య రాష్ట్రాల్లో రూ.55వేల కోట్ల విలువైన పనులకు శ్రీకారం
- సేలా టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ



**ఈటానగర్,క్విక్ టుడే:** ఎన్నికల్లో విజయం కోసం కాదు.. ప్రజల అభివృద్ధి కోసమే పనిచేస్తానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజుల ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా శనివారం అరుణాచల్ ప్రదేశ్ కు చేరుకున్న ప్రధాని.. ఈటానగర్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. నార్త్ ఈస్ట్ లో మోడీ గ్యారంటీ ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. మోడీ గ్యారంటీ అంటే ఏంటో అరుణాచల్ వస్తే తెలుస్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2014 వరకు ఈశాన్య ప్రాంతంలో దాదాపు 10వేల కిలోమీటర్ల జాతీయ రహదారిని నిర్మించారని.. కాని, మేము10 ఏళ్లలోనే ఈశాన్య ప్రాంతంలో 6వేల కిలోమీటర్లకు పైగా జాతీయ రహదారిని నిర్మించామని చెప్పారు. కాంగ్రెస్ 70 ఏళ్ల పాలనలో చేయలేని పనులను తాను 10 ఏళ్లలో చేశామన్నారు. మిగతా 2లో...



## హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటే నగర

# బహిష్కరణ

- మెట్రో విస్తరణపై కేంద్రానికి ఫిర్యాదులు తగవు
- బైరామల్ గూడ ఫ్లై ఓవర్ ప్రారంభంలో సీఎం రేవంత్



**హైదరాబాద్,క్విక్ టుడే :** హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు కొందరు అడ్డుపడుతున్నారని, అలాంటి వారికి నగర బహిష్కరణ తప్పదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బైరామల్ గూడ జంక్షన్‌లో రూ.148.05 కోట్లతో నిర్మించిన లెవల్ -2 వర్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నిన్న శంకుస్థాపన చేసిన పాతబస్తీ మెట్రోను ఆపాలని ఎవరో ఢిల్లీకి లేఖ రాశారంట. అభివృద్ధి పనులను అడ్డుకోవాలని చూస్తున్న వారికి నగర బహిష్కరణ తప్పదు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న అన్ని మున్సిపాలిటీలను హెచ్ఎండీఏ పరిధిలోకి తెస్తాం. నగర ప్రజల అవసరాలు తీర్చేలా మెట్రో రైలును విస్తరిస్తాం. భవిష్యత్‌లో నిర్మించే రీజినల్ రింగ్‌రోడ్డుతో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగిస్తామని.. ఇందులో రాజీపడబోమని సీఎం అన్నారు. రూ.50 వేల కోట్లతో మూసీనదిని ఆధునికీకరిస్తాం. మిగతా 2లో...

రాహుల్‌ని ప్రధాని చేయడమే

## సోనియాగాంధీ లక్ష్యం

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపణ



**పాట్నా,క్విక్ టుడే :** కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు తమ కుటుంబాల ప్రయోజనాల కోసమే పనిచేశారని, పేదల కోసం ఏం చేసింది లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం ఆరోపించారు. పాట్నాలోని పాలిగంజ్ ప్రాంతంలో జరిగిన ఓబీసీ మోర్చా ర్యాలీలో మిగతా 2లో...

సీఎంను కలిసిన

## కర్నాటక మంత్రి

- సీఎంతో కాంగ్రెస్ అభ్యర్థుల భేటీ





వివరాలు 2లో



మహిళలను

# కోటీశ్వరులను చేస్తాం

- 306.12 కోట్ల బ్యాంకు రుణాలను మహిళలకు అందజేత
- ఈనెల 12న పరేడ్ గ్రౌండ్స్ లో లక్ష మంది మహిళలతో సమావేశం
- ఈనెల 11వ తేదీన ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభిస్తాం
- పాఠశాల యూనిఫామ్ దుస్తులు కుట్టేందుకు స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తాం
- విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద సోలార్ పవర్ ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నాం.
- కండ్లకోయలో స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి

**మేడ్చల్ మల్కాజిగిరి, మార్చి 9 క్విక్ టుడే :** బ్యాంకులు మహిళలకు రుణాలు ఇవ్వడం ఒకప్పటి మాటఅని నేడు మహిళలే బ్యాంకులకు రుణాలు ఇచ్చే స్థాయికి ఎదిగారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మేడ్చల్ మండలం కండ్లకోయ లో ప్యారడైజ్ జంక్షన్ నుండి బోయినపల్లి డెయిరీ వరకు రూ.1580 కోట్లతో చేపట్టిన గ్రేటర్ సిటీకి మణిహారం, ఉత్తర తెలంగాణకు ముఖద్వారం అయిన ఎలివేటెడ్ డబుల్ డెక్కర్ కారిడార్ కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటుచేసిన 7 స్టాల్స్ సందర్శించి తయారు చేసిన ఉత్పత్తుల పై మహిళలను మిగతా 3లో...

## ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం

# శుభవార్త



- 21 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని నిర్ణయం
- జూన్ 1 నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలు
- కొత్త ఫిట్‌మెంట్‌తో ఆర్టీసీకి నెలకు రూ.35 కోట్ల భారం
- 53,071 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం
- మహాలక్ష్మి పథకంలో 3 నెలల్లో 25కోట్ల మహిళల జర్నీ
- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్,క్విక్ టుడే :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రెండు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేసిన సర్కార్.. ఇటీవల పేదలకు ఎంతగానో ఉపయోగపడే రూ. 500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అమలు చేసింది. ఇప్పుడు తాజాగా టీఎస్ఆర్టీసీ ఉద్యో గుల విషయంలో కీలక నిర్ణయం తీసు కుంది. టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించింది. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణ యం తీసుకుంది.ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించామని.. జూన్ 1 నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలులోకి వస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్త ఫిట్‌మెంట్‌తో ఆర్టీసీకి నెలకు రూ.35 కోట్ల భారం పడనుందని చెప్పారు. అయితే 53,071 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం చేకూరు తుందని మంత్రి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చామన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు మహాలక్ష్మి పథకం అమలుకు సిద్ధమయ్యారని... విజయవంతం చేశారని కొనియాడారు. 3 నెలల్లో 25కోట్ల మహిళలు ఇప్పటి వరకు ప్రయాణం చేశారన్నారు. అందుకు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. మిగతా 2లో...

## కేసీఆర్ ఉండగా రాష్ట్రంలో ఏరోజు కరెంట్

# పోలేదు



- కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కోతలు మొదలు అయ్యాయి
- పదేళ్లలో ఎలాంటి బాధ లేకుండా చూసుకున్నాం
- వంద రోజుల్లో 13 హామీలు అన్నారు
- 9 తారీఖు రుణమాఫీ అన్నారు..
- ఎన్ని 9 తేదీలు మారినా రుణమాఫీ కావడం లేదు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు విమర్శలు

**హైదరాబాద్,క్విక్ టుడే :** పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని కోరుతూ తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావును జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధి మున్నూరు కాపు సంఘం నేతలు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. మీ వినతిని పార్టీ అధ్యక్షులు కేసీఆర్ గారి దృష్టికి తీసుకు వెళతాం. మీ ఆలోచనలను వివరిస్తామన్నారు. కేసీఆర్ గారు ఎక్కువ మందికి అవకాశం ఇచ్చే వ్యక్తి అని, మున్నూరు కాపు నేతలకు గతంలోనూ ఎంతో మందికి అవకాశం కల్పించారన్నారు. కేసీఆర్ ఉండగా రాష్ట్రంలో ఏ రోజు కూడా కరెంట్ పోలేదని, నిన్న ఒక ఊరుకు పోతే కరెంట్ కోతలు మొదలు అయ్యాయని రైతులు అవేదన చెందారన్నారు. పదేళ్లలో ఎలాంటి బాధ లేకుండా చూసుకున్నామని, వంద రోజుల్లో 13 హామీలు అన్నారు. 9 తారీఖు రుణమాఫీ అన్నారని, ఎన్ని 9 తేదీలు మారినా రుణమాఫీ కావడం లేదని హరీష్ రావు విమర్శించారు. అంతే కాకుండా..'బోనస్ విషయంలో దగా.. రుణమాఫీ విషయంలో దగా.. ఉచిత కరెంట్ విషయంలో దగా.. రైతు బంధు విషయంలో దగా.. కాంగ్రెస్ పాలన అంటేనే దగా అన్నట్లు ఉంది. మిగతా 2లో...



(మొదటి పేజీ తరువాయి)

# 70 ఏళ్లలో చేయలేని పనులు

సరిహద్దు గ్రామా లను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. నార్త్ ఈస్ట్ లో రూ.55 వేల కోట్ల విలువైన పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ 400 స్థానాల్లో గెలుస్తుం దని.. మూడోసారి కూడా తమదే అధికారమని ప్రధాని అన్నారు.ఈశాన్య రాష్ట్రాల్లో రూ.55,600 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని 35 వేల పేద కుటుంబాలకు శాశ్వత ఇళ్లు లభించాయని చెప్పారు. దీంతోపాటు అరుణాచల్, త్రిపురలో వేలాది కుటుంబాలు నీటి కనెక్షన్లు పొందాయని అన్నారు. దీంతోపాటు ఈశాన్య రాష్ట్రాల్లో కనెక్టివిటీకి సంబంధించిన అనేక ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు జరిగాయని వెల్లడించారు. ప్రారంభించిన వాటిలో సెలా టన్నెల్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన (13000 అడుగులు) ప్రాంతంలో నిర్మించిన పొడవైన సొరంగం ఉంది. ఇది అరుణాచల్ ప్రదేశ్‌లోని వెస్ట్ కమింగ్, తవాంగ్ జిల్లాలను కలుపుతుంది. చేరుకోవడానికి ఇదే ఏకైక మార్గం కావడం విశేషం. అరుణాచల్ ముఖ్యమంత్రి పెమా ఖండూ ప్రధాని మోదీకి బహుమతి ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఇండియా–చైనా సరిహద్దులోని తూర్పు సెక్టార్‌లో నిర్మించిన సేలా టన్నెల్ ను శనివారం ప్రధాని మోదీ ప్రారంభించారు. అరుణాచల్ ప్రదేశ్ రాజధాని ఈటానగర్‌లో నిర్వహించిన 'వికసిత్ భారత్–వికసిత్ నార్త్ ఈస్ట్' కార్యక్రమంలో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. ప్రపంచంలోనే పొడవైన రెండు వరుసల టన్నెల్‌గా ఇది గుర్తింపు పొందింది. సేలా టన్నెల్‌ను సముద్ర మట్టానికి 13వేల అడుగుల ఎత్తులో పర్వతాల మధ్య నిర్మించారు.ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లో అయినా బాలిపారా–చారిదౌర్–తవాంగ్ రహదారిలో అనుసంధానం కోల్పోకుండా ఉండే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశారు. సరిహద్దు రహదారుల సంస్థ ఈ రెండు వరుసల టన్నెల్‌ను నిర్మించింది. ఈ ప్రాజెక్టులో రెండు సొరంగాలు ఉన్నాయి. టన్నెల్–1 సింగిల్ ట్యూబ్‌తో 1,003 మీటర్ల పొడవుండగా.. టన్నెల్–2 రెండు సొరంగమార్గాలతో 1,595 మీటర్ల పొడవు కలిగి ఉంది. రెండింటిని కలిపే రోడ్డు పొడవు 1200 మీటర్లు. టన్నెల్–2 సొరంగమార్గాల్లో ఒకటి సాధారణ ట్రాఫిక్‌కు, మరొకటి ఎమ్జర్గ÷న్సీ సర్వీసులకు కేటాయించారు.పర్వతాల మధ్య సేలా పాస్‌కు 400 మీటర్ల దిగువన ఈ నిర్మాణం చేపట్టారు. ఈ టన్నెల్ వల్ల చలికాలంలో కూడా రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఉండదు. భారత్–చైనా సరిహద్దులో ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో అయినా ఆయుధాలు, బలగాలను వేగంగా తరలించేందుకు ఉపయుక్తంగా ఉంటుంది. సరిహద్దు ప్రాంత ప్రజలకు సామాజిక–ఆర్థిక ప్రయోజనాన్ని చేకూర్చనుంది. దీంతో తవాంగ్–దిరాంగ్ ప్రాంతాల మధ్య 12 కిలోమీటర్ల మేర దూరం తగ్గనుంది. 90 నిమిషాల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. ఈ టన్నెల్ మెరుగైన భద్రతా సామర్థ్యాన్ని కలిగి ఉంది. వెంటిలేషన్ వ్యవస్థలు, లైటింగ్, అగ్నిమాపక పరికరాలు వంటి అధునాతన సదుపాయాలను సొరంగాల్లో ఏర్పాటు చేశారు. 2019 ఫిబ్రవరి 9న ప్రధాని నరేంద్రమోదీ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. దీనికోసం ప్రభుత్వం రూ.825 కోట్లు వెచ్చించింది.అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ చైనా సరిహద్దుల్లో ఉంటుంది. ఈ సొరంగమార్గంతో అత్యవసర పరిస్థితుల్లో భారత దళాలు త్వరితంగా సరిహద్దులకు చేరుకునే అవకాశం కలిగింది. చైనా సరిహద్దులు ఎత్తుగా ఉండటంతో డ్రాగన్ బలగాలు సులభంగా భారత దళాల కదలికలను కనిపెట్టగలవు. అయితే సొరంగమార్గం అందుబాటులోకి రావడంతో వారికి ఆ అవకాశం మూసుకుపోయింది.

## హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటే నగర బహిష్కరణ

కాంగ్రెస్ పార్టీనే. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. 2018 లో కొడంగల్ లో ఓడిపోతే... నన్ను మల్కాజిగిరి ఎంపీగా ప్రజలు 30 వేల మెజార్టీ ఇచ్చి గెలిపించారు. మీరు ఎంపీ గా గెలిపిస్తే పీసీసీ అధ్యక్షుడిని అయ్యా. ఆ తర్వాత సీఎం అయ్యా. ఇదంతా మీ అభిమానం. మి మ్మల్ని ఎప్పటికీ మరిచిపోను. హైదరాబాద్‌కు మెట్రో తెచ్చింది కాంగ్రెస్. ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ కు మెట్రో విస్తరిస్తాం. నాగోల్ టూ ఎల్బీ నగర్ అక్కడి నుంచి చాంద్రాయన్ గుట్ట వరకు అక్కడ నుంచి ఎయిర్ పోర్ట్‌కు మెట్రో విస్తరిస్తాం. 354 కిలో మీటర్ల మేర ఆర్‌ఆర్‌ఆర్ రీజినల్ రింగ్ రోడ్డు రాబోతుంది. మెగా మాస్టర్ ప్లాన్ 2050 తెచ్చి తెలంగాణను అభివృద్ధి చేస్తాం' అని ఆయన స్పష్టం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు తాగునీరు తెచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని చెప్పారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్, ఓఆర్ఆర్ తదితర పనులన్నీ కాంగ్రెస్ హయాంలోనే పూర్తయ్యాయని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా కలుస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. రేవంత్‌ని మల్కాజ్‌గిరి ఎంపీగా ఎల్బీనగర్ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని.. ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి సహకరించాలని ఆయన కోరారు.వంతెన ప్రారంభంతో బైరామల్‌గూడ కూడలి సిగ్నల్ ఫ్రీగా మారింది. శంషాబాద్ విమానాశ్రయం, ఒవైసీ ఆసుపత్రి వైపు నుంచి నాగార్జునసాగర్, విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు ఈ పైవంతెన ఉపయోగపడుతుంది. కూడలిలో ఈ వంతెన 'వై' ఆకారంలో విడిపోతుంది. ఎడమ వైపు వెళ్తే చింతలకుంట చెక్‌పోస్టు రోడ్డుకు, కుడి వైపు వెళ్తే బీఎన్‌రెడ్డినగర్ రోడ్డుకు కలుస్తాయి. ఇదే కూడలిలో ప్రస్తుతం రెండు లూప్‌లు నిర్మాణంలో ఉండగా.. పైవంతెన శనివారం నుంచి అందుబాటులోకి వచ్చింది. ఎల్బీనగర్ వాసులు ఏళ్లుగా ఎదురుచూస్తున్న బైరామల్ గూడ మల్టీలెవల్ ఫ్లైవర్ శనివారం వినియోగంలోకి వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మంత్రులు శ్రీధర్ బాబు, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులుప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

గతంలో ప్రావిడెంట్ ఫండ్‌ను వాడుకున్నారని.. బాండ్స్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఇప్పుడు 2017 పీఆర్సీని పూర్తి స్థాయిలో ఇవ్వాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఆర్టీసీ నష్టాల నుంచి ప్రాఫిట్ ఒరిఎంటేషన్ వైపుగా వెళ్తున్నామన్నారు. రిటైర్మెంట్ 21శాతం ఇవ్వాలని నిర్ణయించామని... దీనివల్ల ఏడాదికి భారం పడుతుంది.. అయినా కూడా ఇవ్వాలని ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులకు సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. పేద ప్రజలకు ప్రయాణం సాధనం ఆర్టీసీ అన్నారు. ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బస్సుల కలర్స్ వేసి నడపుతున్నాం అనటం వాస్తవం కాదన్నారు. ఆటో కార్మికులకు కొంత అన్యాయం జరిగిందని.. వారిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా మాజీ మంత్రులు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. 'గతంలో ఉన్న మాజీ మంత్రులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.. కానీ మమ్మల్ని ఆటో కార్మికులకు 15000 ఇవ్వాలని కోరుతున్నారు' అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని.. దాన్ని అమలు చేయడంలో ఆర్టీసీ బాధ్యతను నెరవేరుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పెండింగ్‌లో రూ.280కోట్ల బాండ్స్ నెక్లెస్ రోడ్డులో సీఎం, డెప్యూటీ సీఎం ప్రకటించారు. రెండు రోజుల్లోనే పేమెంట్స్ జరుగుతాయన్నారు. కార్మికులకు బోనస్, ఇతర బెనిఫిట్స్ ఇచ్చే విధంగా ముందుకెళ్తున్నామన్నారు. 21శాతం ఫిట్‌మెంట్ ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందని.. దాంతో ప్రతి ఏటా రూ.418.11కోట్ల భారం పడుతుందన్నారు. ఆర్టీసీ కుటుంబాలు తమకు మద్దతు తెలిపాయన్న మంత్రి.. వారికి అండగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జూన్ ఒకటి నుంచి అమలులోకి వస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత బస్‌లు, బస్టాండులు కళకళలాడుతున్నాయన్నారు. 60శాతం ఉన్న ఆక్యుపెన్సీ వందశాతం దాటుతుంద న్నారు. ఇకపోతే ఆర్టీసీలో నూతన ఉద్యోగ నియామకాలు చేపడుతామని మంత్రి తెలిపారు. మూడువేల బస్సులు కొత్తగా వస్తున్నాయని.. ఎక్కడ కూడా బస్సులు తగ్గించే పరిస్థితి ఉండదన్నారు. సంస్థను ముందుకు తీసుకువెళ్లేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 16 నుంచి పిట్‌మెంట్ 21శాతానికి పెంచేందుకు కృషి చేసిన సీఎం, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. 53,071 మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. భారీ ప్రకటనలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం విలీనంపై పరిశీలిస్తుందన్నారు. బస్సులు పెంచుతున్నామని.. కొత్త రూట్లలో బస్సులు నడపాలని డిమాండ్స్ వస్తున్నాయన్నారు. ప్రభుత్వం, మంత్రిపై కోపం ఉంటే వేరే పద్ధతిలో వెళ్లాలని.. ఆర్టీసీపై విమర్శలు ఆపాలని విజ్ఞప్తి చేశారు.

# 11న తెలంగాణ కేబినేట్ భేటీ

ఇదిలావుంటే సచివాలయంలో టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని 65 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల (స్కిల్లింగ్ సెంటర్లు) ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో టాటా గ్రూప్ కంపెనీ ఒప్పందం చేసుకుంది. సంబంధిత ఎంవోయూ పత్రాలపై అధికా రులు సంతకాలు చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేయనుంది టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ . ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ కొత్త ప్రాజెక్టును చేపడుతున్న టాటా టెక్నాలజీస్ .. 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులతో పాటు నైపుణ్యాల మధ్య అంతరాన్ని తగ్గించే బ్రిడ్జి కోర్సులను నిర్వహిస్తుంది. ఈ 2024–25 విద్యాసంవత్సరం నుంచే ప్రాజెక్టు అమలుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 65 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో టాటా గ్రూప్ కంపెనీ ఒప్పందం చేసుకుంది. సంబంధిత ఎంవోయూ పత్రాలపై అధికారులు సంతకాలు చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ అప్ గ్రేడ్ చేయనుంది. ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ కొత్త ప్రాజెక్టును టాటా టెక్నాలజీస్ చేపడుతోంది. 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులతో పాటు నైపుణ్యాల మధ్య అంతరాన్ని తగ్గించే బ్రిడ్జి కోర్సుల నిర్వహణ చేయనుంది. ఈ 2024–25 విద్యాసంవత్సరం నుంచే ప్రాజెక్టు అమలుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ఉండగా రాష్ట్రంలో

చెప్పుకుంటూ పోతే మొత్తం 420 దగాలు ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయని ఈ మాత్రం కరెంట్ ఇస్తున్నాయి. ఎన్నికలు అయిపోతే కరెంట్ కోతలు పూర్తి స్థాయిలో ఉంటాయి. మోడీని బడే భాయ్ అని, ఎల్లప్పుడూ ఆయన ఆశీర్వాదం ఉండాలని రేవంత్ అన్నాడు. ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం రాదు అని రేవంత్ చెప్పకనే చెప్పారు. దేశవ్యాప్తంగా రైతులు ఆందోళనలో ఉన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ వచ్చేది లేదు, ఇక్కడ కాంగ్రెస్ ఓడిపోతే దిగేదేమి లేదు. కాబట్టి తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడే బి ఆర్ ఎస్ ను గెలిపించాలి. కాంగ్రెస్ హామీలు అమలు కావాలంటే బి ఆర్ ఎస్ పోరాటం తోనే సాధ్యం అవుతుంది. రుణమాఫీ, రైతు బంధు, కరెంట్, బోనస్ ఇవ్వనందుకు రైతులు ఏకమై వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సురుకు పెట్టాలి. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అన్నారు. అసెంబ్లీలో చట్టం చేస్తాం అన్నారు.చేయలేదు. మన వేలితో మన కన్ను పొడుచుకోవద్దు. తప్పిపోయి కాంగ్రెస్ కు ఓటు వేయొద్దు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించాలి. రెండు సార్లు గేలిపిస్తే పార్టీకి మోసం చేసింది బీబీ పాటిల్. వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. దేశంలో కాంగ్రెస్ కు ప్రధాన ప్రతి పక్ష హెూదా కూడా వచ్చే అవకాశం లేదు.' అని హరీష్ రావు అన్నారు.

## రాహుల్‌ని ప్రధాని చేయడమే సోనియాగాంధీ లక్ష్యం

ఆయన ప్రసంగించారు. పేదలకు మేలు చేసింద కేవలం ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ మాత్రమే అని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎల్లప్పుడూ వారి కుటుంబాలను జాగ్రత్తగా చూసుకున్నారని, వెనకబడిన ప్రజల పేరుతో లాలూ ప్రసాద్ యాదవ్ కూడా తన కుటుంబం కోసమే జీవితమంతా జీవించారని ఆరోపించారు. సోనియా గాంధీ ఏకైక లక్ష్యం తన కుమారుడు రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే అని అన్నారు.

## సీఎంను కలిసిన కర్నాటక మంత్రి

### – సీఎంతో కాంగ్రెస్ అభ్యర్థుల భేటీ



**హైదరాబాద్,మార్చి9:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కర్ణాటక మంత్రి జమీర్ హమీద్ ఖాన్ మర్యాద పూర్వకంగా కలిసారు. సచివాలయంలో సిఎంను కలిసి పలు అంవాలపై చర్చించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ టిక్కెట్లు దక్కిన అబ్యర్థులు కూడా కలిశారు. సిఎంను కలిసిన మహబూబ్ నగర్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే జహీరాబాద్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్ కుటుంబ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిశారు.

## సింగిల్ విండో డైరెక్టర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 29 (క్విక్ టుడే) :**
కిడ్నీ సమస్యతో బాధపడుతూ స్థానిక సురక్షా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బి ఆర్ ఎస్ నాయకుడు, గొల్లగూడెం సింగిల్ విండో డైరెక్టర్ రుద్రాక్షి వెంకన్నను, అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక సురక్ష ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నల్లగొండ మాజీ ఎంపీపీ దైద రజిత భర్త వెంకటరెడ్డి ని మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పరామర్శించారు. సురక్షా ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా.రాకేశ్ రెడ్డి ని మరింత మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భోనగిరి దేవేందర్, ప్రధాన కార్యదర్శి సందినేని జనార్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివరాత్రి ప్రభల ఊరేగింపు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 9 (క్విక్ టుడే) :**
నాగార్జున సాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం రాజవరం గ్రామం లో శివరాత్రి సందర్భంగా యాదవ సోదరులు ఏర్పాటు చేసిన ప్రభల ఊరేగింపు ఘనంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి యాదవుల ఆహ్వానమేరకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ .కే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ ప్రభ ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి లో పండుగలు మన జీవన విధానం లో ఒక భాగం అని అవి కుల మత భేదాలులేని ఐక్యత కి సూచికలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యాదవ సంఘం నాయకులు,మహిళలు, యువత, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
9885119830
7013672656
8106654775
Chowdariguda, Venkat Sai Nagar, Phase 1

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

(మొదటి పేజీ తరువాయి)

## మహిళలను కోటీశ్వరులను చేస్తాం

అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో ముఖ్యమంత్రి ముఖాముఖిగా మాట్లాడుతూ వారు సాధించిన విజయాలను ప్రత్యక్షంగా వారిని అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసే దిశగా జీరో వడ్డీ రుణాలను అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ళను ఆడబిడ్డల పేరు మీదే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ నుండి విజయ డైరీ పాల విక్రయ ఖాతాదారులకు నాలుగు శాతం











అందించే బోనస్ ను అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. లక్షాధికారులుగా ప్రగతి పదంలో దూసుకుపోతున్న మహిళలను కోటీశ్వరులుగా చేస్తామన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్లలో స్థానికంగా సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేసేలా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తామన్నారు. ఈనెల 12వ తేదీన సాయంత్రం సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్స్ లో లక్షమంది మహిళలతో సమాజానికి మహిళా శక్తి ని చాటే దిశగా సమావేశం ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ సందర్భంగా 306.12 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను స్వయం సహాయక సంఘాల మహిళలకు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, ఐటీ, శాసనసభ వ్యవహారాలు శాఖామంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారులు వేమ్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దివ్య దేవరాజన్ ప్రిన్సిపల్ సెక్రటరీ టు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ దాన కిషోర్ జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ హెచ్ఎండిఏ జాయింట్ సెక్రెటరీ ఆమ్రపాలి జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, ఎమ్మెల్యేలు ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



### సామాజిక పురోగతికి మార్గం..

# బంధుత్వాల బలోపేతం



**రెండు దశాబ్దాల క్రితం మొదలు పెట్టిన**
**యాదవ సంఘం క్యాలెండర్ రూపకల్పన ప్రక్రియ.**
**1500 నుంచి మొదలై 5 వేల క్యాలెండర్ల ప్రింట్ల కు చేరిక**
**ఉమ్మడి రాష్ట్రం అంతట ఐక్యతను చాటుతున్న వైనం**
**అన్ని తానై చైతన్యం నింపుతున్న సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మణ్ యాదవ్**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 9 (క్విక్ టుడే) :** వ్యక్తి సమాజం స్వేచ్ఛగా జీవనం సాగించేందుకు.. ప్రశ్నించడమే మూలం. అయితే ఆ ప్రశ్నకు ఐకమత్యంతో కూడిన మద్ధతు అవసరం. ఆ బలాన్ని కూడ గట్టి తమ హక్కులను నెర నేర్చుకునేందుకు క్యాలెండర్ ద్వారా తమ సమూహం ఒక్కటయ్యే మార్గాన్ని ఎంచుకోవడం.. ఆ ప్రయత్నాన్ని సుదీర్ఘ కాలంగా కొనసాగిస్తుండటం ఆదర్శ నీయం. ఆయా పార్టీలకు ప్రాతినిధ్యం వహించే మంత్రులు, ఎమ్మెల్యేలు,కబడ్డీ సహా ఇతర క్రీడల్లో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన వారి నుంచి మొదలుకొని...మారుమూల పల్లెలో తమ వృత్తిని చేపట్టే వారితో పాటు సచివాలయం, పోలీస్ శాఖ ఉద్యోగుల నుంచి ఇతర వ్యాపార రంగాలలో రాణిస్తూ తమ సామాజిక వర్గానికి స్ఫూర్తి నింపుతున్న వ్యక్తులందరిని ఒకే వేదికపైకి చేర్చి ... రెండు దశాబ్దాలుగా క్యాలెండర్ ను రూపొందిస్తూ తనదైన శైలిలో... ఐక్యతను చాటుతూ బంధుత్వాలను కలుపుతున్నాడు... నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం గోగు వారిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జంగా లక్ష్మణ్ యాదవ్. కమ్యూనికేషన్ రంగమైన మీడియాలోకి 23 ఏళ్ల క్రితం అడుగుపెట్టిన లక్ష్మణ్ మొదట వార్త దినపత్రిక లో న్యూస్ ఆపరేటర్ గా అటు నుంచి అదే సంస్థలో క్రైమ్ రిపోర్టర్ గా ... మళ్లీ కొద్ది ఏళ్లకే పేపర్ డిజైనర్ స్థాయికి ఎదిగారు. ప్రస్తుతం వార్త దిన పత్రిక మిర్యాలగూడ డివిజన్ ఇంచార్జ్ గా పని చేస్తున్నారు. నాటి నుంచి వివిధ సామాజిక వర్గాలకు చేరువయ్యారు.

**చైతన్యపర్చడమే లక్ష్యం ...!**
పల్లెలకు పరిమితమై... గొర్రెలను మేపుతూ రాజకీయ వ్యవస్థకు దూరమై ప్రతి అంశంలోనూ వెనుకబాటుకు గురైన తమ యాదవ సామాజిక వర్గాన్ని చైతన్యపరిచే దిశగా అడుగులు వేస్తున్నారు. ఒకరు వృత్తి గురించి మరొకరూ తెలుసుకునేందుకు...ఎవరూ ఎక్కడ నివసిస్తున్నారు ఇతర కుటుంబ నేపథ్యం ఏమిటన్నది గుర్తించి తమలో ఎవరికి ఎంత శక్తి ఉన్న దనేది వెలుగులోకి తెచ్చి పరస్పరం సహకారం అందేందుకు అఖిలభారత యాదవ సంఘం పేరిట రూపొందించే క్యాలెండర్ ను వేదికగా చేసుకొని వారిని చైతన్య పరుస్తూ ముందుకు సాగుతున్న తీరు అభినందనీయం. క్యాలెండర్ ను ప్రారంభించిన సమయంలో కేవలం 1500 ప్రింట్లతో మొదలై ప్రస్తుతం 5 వేల క్యాలెండర్ల ప్రింట్లకు పైగా చేరటం ఆ క్యాలెండర్లను ఉమ్మడి రాష్ట్రంలో పంపిణీ చేయడం గమనార్హం.

**నెల పాటు శ్రమించి రూపకల్పన...!**
వ్యక్తిగత ఎదుగుదల, సంపాదనకే టైం కేటాయించుకునే పోటీ ప్రపంచంలో నేటి జనరేషన్ లోనూ తమ వర్గాలకు దగ్గర అయ్యేందుకు తమ బంధువులను మరింత చేరువ చేసేందుకు ..తమ వర్గాలు ఏ రంగంలో స్థిరపడ్డారన్న విషయం తెలిసేల.. ప్రతి ఏడాది నెలపాటు శ్రమించి క్యాలెండర్ కు రూపకల్పన చేయటం విశేషం. నేడు సూర్యాపేట జిల్లాలో యాదవ జర్నలిస్ట్ ల సమావేశం...!
సామాజిక గుర్తింపు, ఆర్థిక స్థిరత్వం, రాజకీయ రంగం వైపుకు మొదలైన అడుగులను బలోపేతం చేసేందుకు యాదవ సామాజిక జర్నలిస్ట్ లు నేడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించేందుకు సన్నద్ధమయ్యారు. మిర్యాలగూడ సహా ఇతర ఏరియా ల నుంచి భారీగా జర్నలిస్ట్ ల వెళ్లనున్నట్లు కమిటీ నేతలు చెప్పారు.

### టీఎన్జీవోఎస్ 2024 డైరీ

# క్యాలెండర్ ఆవిష్కరణ

### రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 9 (క్విక్ టుడే) :** హైదరాబాద్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి చేతుల మీదిగా నల్లగొండ జిల్లా టీఎన్జోస్ యూనియన్ 2024 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు టీఎన్గోస్ యూనియన్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టి కి తీస్కొరవాలని సూచించారు, ప్రభుత్వ పథకాలను ప్రతి పేదవాడికి చేరే విధంగా కృషి చేయాలని చెప్పారు. మా ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుకూల దృక్పథం తో వ్యవహరిస్తుందని అన్నారు%ౌా%ఈ సందర్భంగా టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ నాగేల్ల మురళి గత 9 ఏండ్లలో ఒకటో తారీఖు నాడు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు పడలేదు, కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన 90 రోజులు కాకముందే మార్చి నెలలో ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకు నాడు జీతాలు వారి వారి అకౌంట్లో జమ చేయబడినది అందుకు మినిస్టర్ కి, ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వము ఏర్పాటులో ప్రభుత్వ ఉద్యోగుల సహకారం ఉంది కావున ఉద్యోగస్తులకు అండదండగా ఉంటుందని తెలియజేశారు. మన మినిస్టర్ టీఎన్జీవోస్ నల్లగొండలో గల భవనమునకు పూర్తి చేయుటకు పూర్తిగా సహకరిస్తానని మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలియజేసినందుకు ఉద్యోగ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, టీఎన్గోస్ మాజీ అధ్యక్షులు ఎడుదొడ్ల వెంకట్రామి రెడ్డి, టి ఎన్ జి ఓ ఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగిళ్ల మురళి, జేజాల శేఖర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ తాలుక అధ్యక్ష కార్యదర్శులు వివిధ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శుల మరియు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భిక్షం, అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, ఆశ కార్యకర్తల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మరియు పెద్ద సంఖ్య లో ఉద్యోగుల పాల్గొన్నారు.

### భారతీయ సంస్కృతి, సంప్రదాయాల,

# పరిరక్షణకు టీపీయూఎస్ కృషి

### టీపీయూఎస్ మహిళా జిల్లా కన్వీనర్ లతా కుమారి






**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 9 (క్విక్ టుడే) :** భారతీయ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు టి పి యు ఎస్ కృషి చేస్తుందని టి పి యు ఎస్ నల్లగొండ జిల్లామహిళా కన్వీనర్ లతా కుమారి అన్నారు. శనివారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ నల్గొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక తపస్ కార్యాలయం నల్గొండలో మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తపస్ మహిళ కన్వీనర్ లతాకుమారి మాట్లాడుతూ.. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారు అని అన్నారు. వక్త సింధూర మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు గొప్పవని అన్నారు. భారతీయ ధర్మాలు మహిళలనుగొప్పగా కీర్తించాయన్నారు. తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి జ్యోతి మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతీయ మహిళలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. అనంతరం సమాజంలో విశిష్ట సేవలు అందించిన వారిని గుర్తించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇరుగు శ్రీరామ్, సరిత, తులసి, మమతా, నీరజ, సువర్ణ ,రేణుక, డి.వెంకటరెడ్డి, పద్మ, డాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

### జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# మహిళలకు సన్మానం




**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 9 (క్విక్ టుడే) :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెద్ద బండ లోని ఉదయ్ ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ దగ్గర జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న మహిళలను సన్మానించారు . ఈ కార్యక్రమానికి నల్గొండ సఖి కేంద్రం అధికారి మునగాల సునీత, మాజీ కౌన్సిలర్ ఎండి సలీం ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని , ఆర్థిక స్వాలంబన దిశగా అడుగులు వేయాలని, మహిళలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృ ద్ధి చెందుతుందని ఉన్నారు. మహిళలు వంటింటికి పరిమితం కాకుండా నేడు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు సమస్యలు వచ్చినప్పుడు కుంగిపోకుండా సావిత్రిబాయి పూలే లాంటి ఆదర్శమూర్తులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. మహిళలు వారు ఎంచుకున్న రంగాలలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని వారు చైతన్యంతో ముందుకు సాగాలని కోరారు. మీకు ఏదైనా సమస్యలు వస్తే మీకు సఖి కేంద్రం 24 గంటలు అందుబాటులో ఉంటుందని దానిని ఉపయోగించుకోవాలని కోరారు. జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు గాదె నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని రంగాలకు చెందిన 20 మంది మహిళలను సన్మానించుకుని గౌరవించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో శాంతి మహిళా ఆశ్రమ నిర్వాహకురాలు పొడిచేటి పిచ్చమ్మ గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బొజ్జ సంధ్యారాణి, వేస్టేజ్ కంపెనీ డైమండ్ డైరెక్టర్ పాక దేవి, అంగన్వాడి టీచర్స్ నాగమ్మ రేణుక ఆర్ పి సైదమ్మ అరుణ నాగమ్మ బోయపల్లి చంద్రమ్మ మెడిశెట్టి లింగమ్మ కత్తుల ఎంకమ్మ దాసరి పద్మ భక్తుల లక్ష్మమ్మ సుక్క అరుణమ్మ అలివేలు బచ్చలకూరి రాధాకృష్ణ తెలకలపల్లి వెంకమ్మ తెలకలపల్లి శ్రీను బొజ్జ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# యముపురికి దారి సాంబయ్య గూడెం

**అధిక లోడుతో వెళ్తున్న ఇసుక, బొగ్గు లారీలు**
**మనిషి ప్రాణాలను లెక్కచేయని బిటిపిఎస్, సింగరేణి అధికారులు, ఇసుక ర్యాంపు ఓనర్లు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** పినపాక నియోజకవర్గం లోని మణుగూరుకు చెందిన రామానుజవరం, సాంబాయిగూడెం ప్రధాన రహదారిపై ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతులో పెట్టుకొని ప్రయాణించాల్సిందే. గతంలో రామానుజవరం మెయిన్ రోడ్డు నుండి నడిచి వెళ్లాలన్న, ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేయాలన్న భయం భయంగా ప్రజలు వెళ్లేవారు. ప్రస్తుతం సాంబయ్య గూడెం గ్రామపంచాయతీ ప్రధాన రహదారి పై ఇసుక ర్యాంపు నుండి వెలువడే లారీలు , మణుగూరు సింగరేణి ఓపెన్ కాస్ట్ నుండి బి టి పి ఎస్ కు బయలుదేరే బొగ్గు లారీల రాకపోకలతో మెయిన్ రోడ్డు నుండి వెళ్లే ప్రయాణికులపై ఈ మధ్యకాలంలో బొగ్గు, ఇసుక లారీలు ప్రయాణికులపై దూసుకుపోయి అనేక ప్రాణాలు గాలిలో కలిసిపోయిన సంగతి రోజు చూస్తూనే ఉన్నాం. అలాగే కొందరు అవిటి వాళ్ళు అయి, ఆయా కుటుంబాలు రోడ్డు మీద పడి దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్న సంగతి తెలుసు. గత రెండు సంవత్సరాల నుండి అనేక బొగ్గు లారీలు, ఇసుకర్యాంపు నుండి వెలువడే లారీలు మనిషి ప్రాణాలు తీస్తుంటే కనీసం సంబంధిత అధికారులు యాజమానులు నిమ్మకు నిరెత్తునట్లు వ్యవహరించడం స్థానిక ప్రజలు ఆయా సంస్థలపై మండిపడుతున్నారు. ప్రమాదం సంభవించినప్పుడల్లా ఇద్దరు లేక ముగ్గురు మృత్యువాత పడుతున్నారంటే, రామానుజవరం సాంబయ్య గూడెం ప్రాంతాల ప్రధాన రహదారి ఎంత డేంజర్ స్థితిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. పగలుపూట ప్రయాణించాలంటేనే భయం భయంగా ఉంటుందని, అదే రాత్రి వేళ ప్రయాణం ప్రాణాలు అరిచేతులు పెట్టుకోవడమే అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం 6 గంటల నుండి ఇసుక, బొగ్గు లారీలు నడవకుండా ఆపుదల చేయాలని సింగరేణి అధికారులకు, ఇసుక ర్యాంపు కాంట్రాక్టర్లకు స్థానికులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా చెవికి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు, ఇసుక ర్యాంపు ఓనర్లు నిదరలో నుండి మేల్కొని ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని కోరుతున్నారు.

# బలమైన ప్రతి ఘటనోద్యమాలను నిర్మించడమే కామ్రేడ్ రవన్నకు నిజమైన నివాళి



**నల్లగొండ జిల్లా ప్రతి నిధి, మార్చి 9 (క్విక్ టుడే) :**

సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా నల్లగొండలోని శ్రామిక భవనంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఇందూరు సాగర్, ఐఎఫ్ టీయూ జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్ లు పాల్గొని మాట్లాడుతూ భూమి, బుక్తి, విముక్తి కోసం జరిగిన పోరాటంలో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) క్రియాశీలకంగా పాల్గొన్నాడని తెలిపారు. చిన్న వయసులోనే దోపిడీ, పీడన,అసమానతలు పోవాలని కలలు కన్నాడని,అవి రద్దు కావాలంటే ఎర్రజెండా వెలుగులో వ్యవసాయక విప్లవం ఇరుసుగా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని కొనసాగించాలని అజ్ఞాత దళంలో చేరినాడని అన్నారు. అనేక నిర్బంధాలను,దాడులను ,ఎన్ కౌటర్లను ఎదుర్కొని నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు విప్లవ కమ్యూనిస్ట్ నాయకుడుగా జీవించాడని అన్నారు. భారత విప్లవోద్యమంలో కామ్రేడ్ రవన్న పాత్రను మరువలేనిదని తెలిపారు. 48 ఏళ్ల అజ్ఞాత జీవితంలో ఏనాడు వెనకడుగు వేయకుండా ప్రజా పోరాటాలకు మార్గం చూపాడని కొనియాడారు, పీడిత ప్రజల విముక్తి ప్రతిఘటన పోరాటాల ద్వారానే సాధ్యం అవుతుందని నమ్మి ఆచరించాడని అన్నారు. సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ విప్లవ రాజకీయాల వెలుగులో కామ్రేడ్ రవన్న అతి, మితవాదాలకు వ్యతిరేకంగా బలమైన విప్లవ రాజకీయాలను నిలబెట్టాడని తెలిపారు. కామ్రేడ్ రవన్న పోరాట స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని,మోడీ ఫాసిస్ట్ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, నూతన రైతు,కార్మిక చట్టాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 6 పథకాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ప్రజలకు,కార్మికులకు,రైతులకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని, జంబో నోటిఫికేషన్ ప్రకటించి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని లేకుంటే బి.ఆర్.ఎస్ అనుసరించిన విధానాలనే అనుసరిస్తే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టి యు నాయకులు,పి.వై.ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి చారి, నాయకులు రావుల వీరేష్, దాసరి నరసింహ, పొట్లపల్లి రామకృష్ణ, ఊటుకూరు దశరథ, బొమ్మపాల అశోక్, ఊటుకూరు సుబ్బు, జంజరాల క్రాంతి కుమార్,మొండికత్తి సూరీ తదితరులు పాల్గొన్నారు.

# ఛాయా సోమేశ్వర ఆలయంలో వైభవంగా శివపార్వతుల కల్యాణం, అగ్నిగుండాలు

## ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి





**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 9 (క్విక్ టుడే) :** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జిల్లా కేంద్రం పానగల్లులోని ఛాయా సోమేశ్వర ఆలయంలో శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంత రెడ్డి ఆధ్వర్యంలో, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవానికి నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి దంపతులు సహా వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డి.ఎస్.పి. శివరాంరెడ్డి, కౌన్సిలర్ బుర్రి రజిత యాదయ్య, ఆలయ మేనేజర్ యాదగిరి, భరత్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ, కృష్ణమోహన్, హరిబాబు, సోమశేఖర్ గౌడ్, వెంకట్, శేఖర్ రెడ్డి, రుద్రసేన వాలంటీర్స్, ఆలయ అర్చకులు ఉదయ్ కుమార్, అజయ్ కుమార్ పాల్గొన్నారు.

**అగ్నిగుండాలు :** ఛాయా సోమేశ్వర ఆలయం ఆవరణలో శనివారం ఉదయం అగ్నిగుండాలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారి పల్లకిని మోస్తూ అనేకమంది భక్తులు మండే నిప్పులపై నడిచారు. స్వామివారిని నమ్ముకొని నిప్పుల పై నడిచిన కాలదని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, ఆలయ మేనేజర్ యాదగిరి, భరత్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ, మధు, దశరథ, హరిబాబు, సోమశేఖర్ గౌడ్, వెంకట్, శేఖర్ రెడ్డి, రుద్రసేన వాలంటీర్స్, ఆలయ అర్చకులు ఉదయ్ కుమార్, అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# 11న సీఎం రేవంత్ రెడ్డి మణుగూరు కి రాక

## ప్రజా దీవెన సభను విజయవంతం చేయండి.. పినపాక ఎమ్మెల్యే పాయం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** మా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలలో 4 పథకాలను ఇప్పటికే అమలు చేయడం జరిగిందని, ఐదవ పథకం ఇందిరమ్మ ఇల్లు అమలు చేసే విషయంలో ఈనెల 11న ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించే దిశగా సన్నాహాలు చేస్తున్నామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. మణుగూరులోని హనుమాన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా భద్రాచలంలో ప్రజా దీవెన కార్యక్రమంలో పాల్గొని ఇందిరమ్మ ఇల్ల పథకాన్ని ప్రారంభిస్తారని తిరిగి మణుగూరులో ని ఐటిఐ కాలేజ్ గ్రౌండ్ ఆవరణలో నిర్వహిస్తున్న ప్రజా దీవెన సభలో పాల్గొంటారని తెలిపారు. ఈ సభకు నియోజకవర్గ ప్రజలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పోదేం వీరయ్య , ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ చందా సంతోష్ , కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ కాటిబోయినా నాగేశ్వరరావు. మణుగూరు మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, వైస్ ఎంపీపీ కరివేదా వెంకటేశ్వర్లు, టౌన్ ప్రెసిడెంట్ శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ శ్రేణులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - గుండాలలో సీఐ కొండల్ రావు ఆధ్వర్యంలో అవగాహన



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో యాదగిరిగుట్ట రూరల్ సిఐ కొండల్ రావు స్థానిక ఏస్ఐ యాకన్న పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలోని యువకులకు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సలహా ఇచ్చారు. దొంగతనాలు చైన్ స్నాచింగ్ జరిగే విధానం పై అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు గంజాయి కి అలవాటు పడకుండా జాగ్రతగా ఉండాలని, మత్తు పదార్థాలు సప్లై చేసే వ్యక్తులు ఎవరైనా ఉంటే పోలీస్ లకు సమాచారం అందించాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ ఎంపీటీసీ సర్పంచ్‌ల పదవీల కోసం ముందే కర్చీఫ్?



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** రాజకీయాల్లో పార్టీలు మారడం సర్వసాధారణం అయిపోయింది. అయితే గెలిచిన పార్టీలోకి దూకడానికి నాయకులు ముందు వరుసలో ఉంటున్నారు. విలువల కంటే కూడా మనం అధికారంలో ఉన్నామా? లేదా అని చూసుకునే వారే ప్రస్తుత కాలంలో ఎక్కువగా కనిపిస్తుంటారు. ఇప్పుడు తెలంగాణలో కూడా అదే జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తరువాత కాంగ్రెస్‌లోకి వలసల ప్రవాహం పెరిగి పోయింది. లోకల్ నేతలు అడ్డుకట్ట వేసిన ఆగకుండా ఏదో ఓ సాయంతో పార్టీలో జాయిన్ అవుతున్నారు. మాజీ మంత్రుల నుండి మొదలు కుని సర్పంచ్‌ల వరకు అందరూ కాంగ్రెస్‌లోకి క్యూ కడుతున్నారు.

# గుండాల మండల కేంద్రంలో చేనేత కార్మికుల వినూత్న నిరసన

## సమస్యలు పరిష్కరించాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రం



గుండాల, క్విక్ టుడే : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో రాష్ట్ర చేనేత కమిటీ పిలుపుమేరకు చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘం చైర్మన్ దుడుక ఉప్పలయ్య వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని గతంలో ఉన్నటువంటి పథకములు పెండింగ్ లో పథకాలను వెంటనే అమలు చేయాలని దాని సంబంధించిన నిధులు ప్రభుత్వం విడుదల చేయాలని అన్నారు. సంఘంలో ఉత్పత్తి అయిన వస్త్రములు ఖరీదులు చేయడం లేదని ఆరోపించారు, పేమెంట్లు చేయడం లేదు వెంటనే చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రములు ఖరీదులు చేసి మాకు రావాల్సిన బిల్లులను విడుదల చేయాలని అన్నారు. తృప్తి పండు పథకము నగదు బదిలీ పథకము, ఐదు లక్షల చేనేత బీమా పథకము గత ఐదు నెలలుగా నిధులు విడుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శైలజ సంఘానికి రావాల్సిన పథకాలను అమలు చేస్తూ దానికి అవసరమైన నిధులను విడుదల చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు కస్తూరి మధు, చుంచు సత్తయ్య, శ్రీపతి లక్ష్మీనారాయణ పగడాల అంబదాసు, సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో 25కోట్ల మంది మహాలక్ష్మిల ప్రయాణం

## : మంత్రి పొన్నం



**హైదరాబాద్ :**కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని.. దాన్ని అమలు చేయడంలో ఆర్టీసీ బాధ్యతను నెరవేరుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇప్పటి వరకు పథకంలో భాగంగా 25కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారన్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్‌లో రూ.280కోట్ల బాండ్స్ నెక్లెస్ రోడ్డులో సీఎం, డెప్యూటీ సీఎం ప్రకటించారు. రెండు రోజుల్లోనే పేమెంట్స్ జరుగుతాయన్నారు. కార్మికులకు బోనస్, ఇతర బెనిఫిట్స్ ఇచ్చే విధంగా ముందుకెళ్తున్నామన్నారు. 21శాతం ఫిట్‌మెంట్ ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందని.. దాంతో ప్రతి ఏటా రూ.418.11కోట్ల భారం పడుతుందన్నారు. ఆర్టీసీ కుటుంబాలు తమకు మద్దతు తెలిపాయన్న మంత్రి.. వారికి అండగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జూన్ ఒకటి నుంచి అమలులోకి వస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత బస్‌లు, బస్టాండులు కళకళలాడుతున్నాయన్నారు. 60శాతం ఉన్న ఆక్యుపెన్సీ వందశాతం దాటుతుందన్నారు.ఆర్టీసీలో ఉద్యోగ నియామకాలుఆర్టీసీలో నూతన ఉద్యోగ నియామకాలు చేపడుతామని మంత్రి తెలిపారు. మూడువేల బస్సులు కొత్తగా వస్తున్నాయని..

ఎక్కడ కూడా బస్సులు తగ్గించే పరిస్థితి ఉండదన్నారు. సంస్థను ముందుకు తీసుకువెళ్లేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 16 నుంచి పిట్‌మెంట్ 21శాతానికి పెంచేందుకు కృషి చేసిన సీఎం, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. 53,071 మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. భారీ ప్రకటనలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం విలీనంపై పరిశీలిస్తుందన్నారు. బస్సులు పెంచుతున్నామని.. కొత్త రూట్లలో బస్సులు నడపాలని డిమాండ్స్ వస్తున్నాయన్నారు. ప్రభుత్వం, మంత్రిపై కోపం ఉంటే వేరే పద్ధతిలో వెళ్లాలని.. ఆర్టీసీపై విమర్శలు ఆపాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైల్వేలాగా ఆర్టీసీ బస్సులు పని చేస్తున్నాయన్నారు. ఆర్టీసీని బ్లేమ్ చేయాలని చూస్తున్నారని.. ఆర్టీసీకి మహిళలకు ఉచితంగా ఇస్తుంటే.. ఆటో వాళ్లని రెచ్చగొడుతున్నారన్నారు. ఎవరికి ఏఏ డిపార్ట్‌మెంట్‌లు, ఎన్ని పోస్టులు వస్తున్నాయనేది డీటైల్స్ ఇస్తామన్నారు.

# భారత సంతతి అమెరికన్‌కు 2024 స్మాల్ బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్..!

**హైదరాబాద్ :**భారత సంతతి అమెరికన్ అనిల్ బోయినపల్లికి 2024 స్టేట్ స్మాల్ బిజినెస్ పర్సన్ అవార్డు లభించింది. వర్జీనియాలో స్కై సొల్యూసన్స్ కో-ఫౌండర్, సీఈఓగా అనిల్ బోయినపల్లి వ్యవహరిస్తున్నారు. అనిల్ బోయినపల్లితోపాటు రాష్ట్రాల వారీగా అమెరికా ఆర్థికాభివృద్ధికి దోహదం చేసిన యూఎస్ స్మాల్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎస్బీఏ) ఈ అవార్డులు ప్రకటించింది. వర్జీనియాలోని హెర్న్‌డాన్ కేంద్రంగా స్కై సొల్యూషన్స్ సంస్థను 2008లో అనిల్ బోయినపల్లి స్థాపించారు. వ్యాపార లావాదేవీల్లో సంక్లిష్టతలను సరళతరం చేస్తూ కస్టమర్లకు టెక్నాలజీ సొల్యూషన్స్ అందించడమే ఈ కంపెనీ లక్ష్యం.'దక్షిణ భారత దేశంలోని మారుమూల గ్రామంలో మొదలైన ప్రయాణంలో లభించిన ఈ అవార్డు ఎంతో ప్రాముఖ్యత ఉన్నది. అమెరికాలో లభిస్తున్న అవకాశాలకు ఇది నిదర్శనం' అని అనిల్ బోయినపల్లి తన లింక్డ్ ఇన్ ఖాతాలో రాసుకున్నారు. ఇంతకుముందు అనిల్ బోయినపల్లి సీఎస్ఎస్ఐలో సొల్యూషన్స్ ఆర్కిటెక్‌గా పని చేశారు. న్యూ హెల్త్ కేర్ ఇండస్ట్రీ ప్రొడక్ట్స్ డెవలప్‌మెంట్, సాఫ్ట్ వేర్ డెవలప్‌మెంట్‌లో అన్ని కోణాల విభాగంలో ఆయన ఆర్కిటెక్ గా వ్యవహరించారు. తెలంగాణలోని కాకతీయ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్సెస్‌లో మాస్టర్స్ డిగ్రీ అందుకున్నారు.వాషింగ్టన్‌లోని వాల్‌డార్ఫ్ ఆస్టోరియా హోటల్‌లో వచ్చే నెల 28-29 తేదీల్లో ఎన్ఎస్‌బీడబ్ల్యూ అవార్డు ప్రదానం జరుగుతుంది. రాష్ట్ర, జాతీయ స్థాయి స్మాల్ బిజినెస్ పర్సన్ అవార్డులను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ క్యాబినెట్‌లో ఎస్బీఏ అడ్మినిస్ట్రేటర్ ఇసాబెల్ కాసిల్లాస్ గుజ్మన్ విజేతలకు అవార్డులను ప్రదానం చేస్తారు. ఏప్రిల్ 30- మే



మూడో తేదీ మధ్య వివిధ నగరాల్లో చిన్న వ్యాపారాలకు గుర్తింపుగా రోడ్ షో కూడా నిర్వహిస్తారు.

# రూ.30 లిప్‌స్టిక్‌ను గిఫ్ట్‌గా ఇచ్చిన భర్త..

## ఖరీదైనదిగా ఆరోపించి విడాకులు డిమాండ్ చేసిన భార్య

**లక్నో:** ఒక వ్యక్తి తన భార్యకు రూ.30 విలువైన లిప్‌స్టిక్‌ను గిఫ్ట్‌గా ఇచ్చాడు. అయితే అంత ఖరీదైన లిప్‌స్టిక్ భర్త కొనడంపై భార్య ఆగ్రహించింది. ఈ సందర్భంగా వారి మధ్య గొడవ జరుగడంతో అలిగి పుట్టింటికి వెళ్లింది. అలాగే భర్తపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతోపాటు విడాకులు డిమాండ్ చేసింది. చివరకు పోలీసులు ఆ దంపతులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. విస్తుపోయే ఈ సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా జిల్లాలో జరిగింది. ఎత్మాద్‌పూర్ ప్రాంతానికి చెందిన మహిళకు మధురకు చెందిన వ్యక్తితో రెండేళ్ల కిందట వివాహమైంది.కాగా, ఇటీవల ఆ వ్యక్తి తన భార్యకు రూ.30 విలువైన లిప్‌స్టిక్‌ను బహుమతిగా ఇచ్చాడు. అయితే దీని కోసం అతడు ఎక్కువగా ఖర్చు చేశాడంటూ భార్య ఆగ్రహం వ్యక్తం చేసింది. చౌకైన లిప్‌స్టిక్ ఎందుకు కొనుగోలు చేయలేదని ప్రశ్నించింది. ఈ అంశంపై భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో భార్య అలిగి పుట్టింటికి వెళ్లింది.మరోవైపు లిప్‌స్టిక్ వివాదంపై ఆ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇంటి ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోకుండా అతిగా ఖర్చు చేస్తున్న భర్త నుంచి విడాకులు కోరింది. దీంతో భార్యాభర్తలను ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌కు పోలీసులు రప్పించారు. వారిద్దరికీ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇకపై భార్య కోరిన విధంగా తక్కువ ఖరీదు లిప్‌స్టిక్ కొనుగోలు చేస్తానని భర్త భరోసా ఇచ్చాడు. దీంతో ఆ దంపతుల వివాదం సమసిపోయిందని పోలీసులు వెల్లడించారు.



# వ్యాపారవేత్తను కాల్చి చంపిన బిష్ణోయ్ గ్యాంగ్..

## అతడి తల్లి ప్రాధేయపడగా, పిల్లలతో కలిసి దూరంగా పారిపోయిన భార్య

**చండీగఢ్:** లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన మైనర్ సభ్యులు ఒక వ్యాపారవేత్తపై కాల్పులు జరిపి హత్య చేశారు. తన కుమారుడ్ని ఏమీ చేయవద్దని అతడి తల్లి ప్రాధేయపడగా, భార్య మాత్రం పిల్లలను తీసుకుని అక్కడి నుంచి దూరంగా పారిపోయింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. హర్యానాలో ఈ సంఘటన జరిగింది. గురుగ్రామ్‌కు చెందిన సచిన్ ముంజాల్ బిజినెస్ చేస్తుంటాడు. ఫిబ్రవరి 29న తన కుటుంబంతో కలిసి సంగ్రూర్‌కు వెళ్లాడు. రాత్రి పది గంటల సమయంలో భోజనం చేసేందుకు రోహ్‌తక్‌లోని ఒక దాబా



వద్ద వారు ఆగారు.కాగా, భోజనం తర్వాత సచిన్ ముంజాల్ ముందుగా తన కారు వద్దకు వెళ్లాడు. తల్లి, భార్యతోపాటు ఇద్దరు చిన్న పిల్లలు అతడి వెనుక వస్తున్నారు. ఇంతలో తెల్లని కారులో వచ్చిన దుండగులు గన్స్‌తో సచిన్‌పై కాల్పులు జరిపారు. గమనించిన తల్లి పరుగున్న అక్కడకు వెళ్లింది. తన కుమారుడ్ని ఏమీ చేయవద్దని నిందితులను ఆమె ప్రాధేయపడింది. అయితే కాల్పుల శబ్దం విన్న సచిన్ భార్య తన పిల్లలను తీసుకుని అక్కడి నుంచి దూరంగా పరుగెత్తింది.మరోవైపు వ్యాపారవేత్త సచిన్‌పై కాల్పులు జరిపి హత్య చేసిన నిందితులు లారెన్స్ గుర్తించారు.

# పశ్చిమబెంగాల్‌లో బీజేపీకి షాక్..

## రాజీనామా చేసిన ఎంపీ

**హైదరాబాద్ :**లోక్‌సభ ఎన్నికల ముందు పశ్చిమబెంగాల్‌లో బీజేపీకి షాక్ తగిలింది. ఝార్‌గ్రామ్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీ కునార్ హెంబ్రామ్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు శనివారం ఉదయం ఆయన ఝార్‌గ్రామ్ జిల్లా అధ్యక్షుడికి తన రాజీనామా లేఖను పంపారు. వ్యక్తిగత కారణాలవల్లే తాను పార్టీని వీడుతున్న తన



రాజీనామా లేఖలో హెంబ్రామ్ పేర్కొన్నారు.బీజేపీకి రాజీనామా చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇక ముందు తాను రాజకీయాల్లో కొనసాగాలని అనుకోవడం లేదని, అందుకే రాజీనామా చేశానని చెప్పారు. తన స్థానంలో మరొకరు అవకాశం దక్కించుకోవడానికి ఇదే సరైన సమయమని భావించి నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. తన రాజీనామా లేఖను ఆమోదించారా.. లేదా..? అనేది ఇంకా తెలియదని చెప్పారు.బీజేపీకి రాజీనామా చేసిన మీరు వేరే ఏదైనా పార్టీలో చేరుతున్నారా..? అని మీడియా ప్రతినిధులు అన్నారు.

# తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) ఆధ్వర్యంలో ఘనంగా శివాలయాల సందర్శన యాత్ర

**సింగపూర్ :**మహాశివరాత్రి సందర్భంగా తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) ఆధ్వర్యంలో శివాలయాల సందర్శన యాత్రను నిర్వహించారు. మార్చి 8వ తేదీ రాత్రి 9 గంటల నుంచి మార్చి 9వ తేదీ ఉదయం 7 గంటల వరకు సింగపూర్‌లో ఉన్న దాదాపు 10 నుంచి 12 ప్రముఖ శివాలయాలను సందర్శించారు. గత ఏడాది ఈ సందర్శన యాత్రను తొలిసారిగా నిర్వహించగా.. ఇది రెండోసారి కావడం విశేషం.సింగపూర్‌లోని జురాంగ్ ఈస్ట్-బుకిత్ పంజాంగ్, సెంగ్ కాంగ్, టాంపనీస్-బెడోక్ ప్రాంతాల నుంచి బస్సులను సమకూర్చి భక్తి యాత్రను విజయవంతంగా నిర్వహించారు. ఈ దేవాలయాల సందర్శన యాత్రలో భాగంగా వివిధ బస్సుల ద్వారా సుమారు 267 మంది భక్తులు వివిధ దేవాలయాలను సందర్శించి ఆ పరమ శివుని దీవెనలు పొందారు. యాత్రలో పాల్గొన్న భక్తులకు శివ సహస్ర నామాల పుస్తకం



అందజేశారు. మహాశివరాత్రి సందర్భంగా సింగపూర్‌లో ఉన్న ప్రముఖ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బస్సులో భక్తుల శివనామ స్మరణలు మార్మోగాయి. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా చక్కని ప్రణాళికతో సురక్షితంగా యాత్రను నిర్వహించిన సొసైటీ వారికి ఈ యాత్రలో పాల్గొన్న భక్తులందరూ కృతజ్ఞతలు తెలియజేసి అభినందించారు. ఎలాంటి లాభాపేక్ష, ఆడంబరాలు లేకుండా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ సేవ, భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్న తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) వారిని ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు కొనియాడారు.ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా సంతోష్ వర్మ మాదారపు, శశిధర్ ఎర్రమరెడ్డి, ఉపాధ్యక్షులు నల్ల భాస్కర్, దుర్గ ప్రసాద్, గోనె నరేందర్, ఉపాధ్యక్షురాలు సునీతారెడ్డి, ప్రాంతీయ కార్యదర్శి బొందుగుల రాము, భాస్కర్ నడికట్ల తదితరులు ఉన్నారు. వీరితో పాటు యాత్రలో సహాయపడిన పెరుకు శివరాం ప్రసాద్, బండారు శ్రీధర్, పీఎస్ఎన్ గౌడ్‌తో పాటు, శివ సహస్ర నామాల పుస్తకాలు భారత్ నుంచి సింగపూర్‌కు తీసుకురావడంలో సహాయం చేసిన చల్లా కృష్ణ, చీకట్ల తిరుపతితో ఈ పుస్తకాలను స్థానికంగా పంపిణీ చేయడంలో సహాయపడిన నంగునూరి వెంకట రమణ, మణికంఠ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు గడప రమేశ్, ప్రధాన కార్యదర్శి బసిక ప్రశాంత్, కోశాధికారి జూలూరి సంతోష్ కుమార్ ఈ యాత్రను విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. గత సంవత్సరం మొదలైన ఈ భక్తి కార్యక్రమానికి భారీ స్పందన వచ్చిందని, సొసైటీ చేస్తున్న వినూత్న కార్యక్రమాలకు సహకారం అందిస్తూ ప్రోత్సహిస్తున్న సభ్యులకు, స్పాన్సర్స్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీశైలంలో జనసందోహం..

## రథోత్సవంలో 2 లక్షలపైగా భక్తుల కోలాహలం

**శ్రీశైలం:** శ్రీశైల మహా క్షేత్రంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రధాన ఘట్టమైన రథోత్సవాన్ని తిలకించేందుకు సుమారు రెండు లక్షల మంది భక్తులతో పుర వీధులు కిటకిటలాడాయి. శ్రీభ్రమరాంబ మల్లికార్జునుల కళ్యాణమహోత్సవం తర్వాత రథంపై అధిష్టించి క్షేత్ర పురవీధుల్లో ఊరేగించడం ఆనవాయితీగా వస్తుందని ఈవో పెద్దిరాజు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి చెప్పారు.శనివారం సాయంత్రం అర్చకవేదపండితులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మంగళవాయిద్యాలు, ఢమరుకనాదాలతో అశేష జనవాహిని మధ్య రథోత్సవం వైభవంగా సాగింది. రథోత్సవానికి ముందుగా ఆలయ ప్రాంగణం నుంచి స్వామి అమ్మవార ఉత్సవమూర్తులను పల్లకిలో తోడుకుని వచ్చారు. అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం రథాంగపూజ, హోమం, రథాంగబలి కార్యక్రమంలో గుమ్మడికాయలు, కొబ్బరికాయలు కొట్టి స్వామి అమ్మవార్లకు సాత్వికబలి సమర్పించారు. ఈ రథోత్సవాన్ని వీక్షించడంతో సర్వపాపాలు కష్టాలు తొలిగి ఆయురారోగ్య ఐశ్వర్యాలు ప్రాప్తిస్తాయని భక్తుల విశ్వాసం. ఉగాది మహోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవాన్ని వీక్షించేందుకు రెండు రోజులుగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు సుమారు రెండు లక్ష మంది వరకు వేచి ఉన్నారు.నయనానందకరంగా తెప్పోత్సవంమహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామిఅమ్మవార్లకు ఆలయ పుష్కరిణిలో తెప్పోత్సవాన్ని నయనానందకరంగా జరిపించారు.



ఆధునిక సాంకేతికతతో కూడిన విద్యుద్దీపాలంకరణ, సౌండ్ సిస్టమ్, వాటర్ ఫౌంటెయిన్‌లను వీక్షించిన యాత్రికులు సెల్ఫీలతో హడావుడి చేశారు. అక్కమహాదేవి అలంకార మండపంలో ప్రత్యేక పూజలందుకున్న స్వామిఅమ్మవార్లను ఆలయ పుష్కరిణి వద్దకు తోడ్కొనివచ్చి పుష్పాలంకరణ చేసిన తెప్పపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.

# భారత్ మార్కెట్లోకి వివో వీ30..

## వివో వీ30 ప్రో ఆవిష్కరణ.. ఇవీ డిటైల్స్..!




**న్యూఢిల్లీ :** ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన మిడ్ రేంజ్ స్మార్ట్ ఫోన్లు వివో వీ30 వివో30 ప్రో భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. 1.5 కర్వ్ డ్ డిస్ ప్లేలు, 50-మెగా పిక్సెల్ సెల్ఫీ కెమెరాలతో వస్తున్నది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ యూఐ వర్షన్ పై పని చేస్తుంది. ఈ నెలాఖరులో రెండు ఫోన్లు మార్కెట్లో అందుబాటులో ఉంటాయి.ఫ్లిప్ కార్ట్, వివో ఇండియా ఈ-స్టోర్, ఇతర ఆఫ్ లైన్ స్టోర్లలో ఈ నెల 14 నుంచి కొనుగోలు చేయొచ్చు. వివో వీ30 ప్రో ఫోన్ అండమాన్ బ్లూ, క్లాసిక్ బ్లాక్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.41,999, 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.46,999లకు సొంతం చేసుకోవచ్చు.అండమాన్ బ్లూ, క్లాసిక్ బ్లాక్ కలర్ ఆప్షన్లలో లభించే వివో వీ 30 ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.33,999, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.35,999, 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.37,999లకు లభిస్తాయి. ఎస్బీఐ లేదా హెచ్డీఎఫ్సీ బ్యాంకు కార్డులపై పది శాతం డిస్కౌంట్ లభిస్తుంది. ఆరు నెలల వరకు నో-కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ కూడా వర్తిస్తుంది. ఎక్స్ఛేంజ్ డిస్కౌంట్ రూపంలో మరో రూ.4,000 వరకూ డిస్కౌంట్ లభిస్తుంది.రెండు ఫోన్లూ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 300 టచ్ శాంప్లింగ్ రేటుతో 6.78 అంగుళాల కర్వ్‌డ్ 1.5 కే (2800ఐ1260 పిక్సెల్స్) అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటాయి. 2800 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ ఉంటుంది. వివో వీ30 ఫోన్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 7 జెన్ 3 ఎస్వోసీ చిప్ సెట్, వివో వీ30 ప్రో ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 8200 ఎస్వోసీ చిప్ సెట్ కలిగి ఉంటాయి. రెండు ఫోన్లలోనూ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ ఫన్ టచ్ ఓఎస్ 14 వర్షన్ ఉంటుంది.వివో వీ 30 ఫోన్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్) మద్దతుతో 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, ఔరా లైట్ ఫ్లాష్ యూనిట్‌తో ఆల్ట్రా వైడ్ యాంగిల్ లెన్స్ తో 50-మెగా పిక్సెల్ సెన్సర్ సెకండరీ కెమెరా ఉంటుంది. వివో వీ30 ప్రో ఫోన్ లో అదనంగా 50-మెగా పిక్సెల్ పోర్ట్రైట్ సెన్సర్ కెమెరా ఉంటాయి. రెండు ఫోన్లలోనూ సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50-మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరాలు ఉంటాయి.

# ఆర్థిక భరోసా అందట్లేదు..

## మహిళా ఆంత్రప్రెన్యూర్స్‌కు సవాల్‌గా ఫండింగ్

**న్యూఢిల్లీ :** ఆర్థిక స్వేచ్ఛ, సాధికారతల కోసం పోరాడుతున్న మహిళలు.. ఆంత్రప్రెన్యూర్స్‌గా రంగంలోకి దిగుతున్నారు. ఆ రంగం.. ఈ రంగం అన్న తేడా లేకుండా దాదాపు అన్ని రంగాల్లోనూ అడుగిడుతున్నారు. అయితే ఇప్పుడు వీరందరికీ ఓ ప్రధాన సవాల్ ఎదురవుతున్నది. మదుపరుల విశ్వాసాన్ని చూరగొనడం, వారి నుంచి నిధుల సమీకరణ పొందడంలో అనేక అడ్డంకుల్ని చవిచూస్తున్నారు. దీంతో ఈ పోటీ వ్యాపార ప్రపంచంలో మహిళా ఆంత్రప్రెన్యూర్స్ సాధికారతకు మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న అభిప్రాయాలు 'ప్రపంచ మహిళా దినోత్సవం' వేళ వినిపిస్తున్నాయి. కంపెనీలు, ఇన్వెస్టర్లు.. మహిళల్ని చిన్నచూపు చూస్తున్నారని, పురుషులపట్ల పక్షపాత ధోరణిని అవలంభిస్తున్నారని తాజా ఓ రిసెర్చ్‌లో తేలింది. 62 శాతం మహిళా ఆంత్రప్రెన్యూర్స్‌కు ఈ అనుభవం ఎదురైందన్న సదరు రిసెర్చ్.. నిధుల సమీకరణ సవాల్‌గా పరిణమిస్తున్నదని చెప్పడం గమనార్హం. '2022, 2023 మధ్య మహిళా నేతృత్వంలోని స్టార్టప్‌లు సేకరించిన నిధులు 2.4 బిలియన్ డాలర్ల నుంచి 480 మిలియన్ డాలర్లకు పడిపోవడం ఇందుకు నిదర్శనం' అని పిక్‌మైవర్క్ సహవ్యవస్థాపకురాలు కాజల్ మాలిక్ తెలిపారు. కాగా, 'అత్యుత్తమ సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యం 2021తో పోల్చితే 2023లో 21 నుంచి 26 శాతానికి పెరిగింది. సామాజిక, ఆర్థికపరమైన అవరోధాలను అధిగమించేలా



మరింత చేయూతనందిస్తే మహిళా ఉద్యోగులు మరెన్నో విజయాలను సాధించగలరు' అని గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా సీఈవో యశస్వినీ రామస్వామి అన్నారు. 'మహిళా ఉద్యోగులను కంపెనీలు కూడా ప్రోత్సహించాలి. వారి వృత్తిగత లక్ష్యాల సాధనకు తగినవిధంగా సహకరిస్తూ కృషి చేయాల్సిన అవసరం ఉన్నది' అని యెస్‌మేడమ్ వ్యవస్థాపకుల్లో ఒకరైన ఆకాంక్ష వైష్ణోయ్ అన్నారు. పెరిగిన మహిళా డైరెక్టర్లుగడిచిన ఐదేండ్లకుపైగా కాలంలో దేశంలోని ఆయా కంపెనీల్లోని బోర్డుల్లో మహిళా డైరెక్టర్ల సంఖ్య క్రమేణా పెరిగింది. ఈ క్రమంలోనే గత ఏడాది 18.3 శాతానికి వచ్చినట్టు శుక్రవారం విడుదలైన డెలాయిట్ నివేదిక స్పష్టం చేసింది. 2018లో ఇది 13.8 శాతమే. 'వుమెన్ ఇన్ ది బోర్డ్‌రూమ్: ఏ గ్లోబల్ పర్‌స్పెక్టివ్' పేరిట ఈ రిపోర్టు విడుదలైంది. అయితే ప్రపంచ సగటు 23.3 శాతంగా ఉన్నది. కాగా, 50 దేశాల్లోని 18,000లకుపైగా సంస్థల బోర్డులను విశ్లేషించి ఈ నివేదికను డెలాయిట్ రూపొందించింది. ఇందులో 400 భారతీయ కంపెనీల బోర్డులనూ పరిశీలించారు. ఇదిలావుంటే 2018తో పోల్చితే 2023లో మహిళా సీఈవోలు 3.4 శాతం నుంచి 5.1 శాతానికి పెరిగారు. రంగాలవారీగా అత్యధికంగా దేశీయ లైఫ్‌సైన్సెస్-హెల్త్‌కేర్ సంస్థల్లోనే మహిళా డైరెక్టర్లు 21.3 శాతంగా ఉన్నారు.

రెండో స్థానంలో టెక్నాలజీ, మీ డియా, టెలీకమ్యూనికేషన్స్ కంపెనీల బోర్డుల్లో మహిళలు 20.5 శాతంగా ఉన్నారు. ఆ తర్వాత కన్స్యూమర్ బిజినెస్ (19.7 శాతం), తయారీ (17.4 శాతం), ఆర్థిక సేవల (16.9 శాతం) సంస్థలున్నట్టు డెలాయిట్ ఈ నివేదికలో పేర్కొన్నది.

# స్థిరాస్తి బాగుంటేనే రాష్ట్రాభివృద్ధి : మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ :** స్థిరాస్తి రంగం బాగుంటేనే రాష్ట్ర అభివృద్ధి జోరుగా సాగుతుందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ క్రెడాయ్ ఆధ్వర్యంలో శుక్రవారం హైటెక్స్ వేదికగా 13వ ఎడిషన్ ప్రాపర్టీ షో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని చెప్పా రు. రిజిస్ట్రేషన్ల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్న మాట నిజమేనని, ఈ విషయంలో బిల్డర్లు తమ అనుభవాలను సలహాలు, సూచనల రూపంలో ఇస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని 360 డిగ్రీలలో అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మూసీ సుందరీకరణ, ఎలివేటెడ్ కారిడార్, పాతబస్తీలో మెట్రో విస్తరణతోపాటు రాబో యే రోజుల్లో హైదరాబాద్‌లో తాగునీటి సరఫరాను మరింత పెంచుతామని తెలిపారు. ఇన్నర్ రింగు, ఔటర్ రింగు,



రీజినల్ రింగు రోడ్డులకు అనుసంధానంగా రేడియల్ రోడ్లు, లింకు రోడ్లు, అప్రోచ్ రోడ్లతో రహదారులను అభివృద్ధి చేస్తామని చెప్పారు. తమది ఫ్రెండ్లీ సర్కార్ అని, రియల్టర్లు అని, వ్యాపారులు అని వేర్వేరుగా చూడబోమని అన్నారు. ధరణిలో పెండింగ్‌లో దాదాపు తొమ్మిది లక్షల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, రెవెన్యూ లొసుగులను తొలగించి సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్ర ప్రగతికి నిర్మాణ రంగం వెన్నెముకలా పనిచేస్తున్నదని, ప్రభుత్వ ప్రోత్సాహం ఉండాలని ఆశిస్తున్నామని క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు వీ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తీసుకునే పాలసీలో బిల్టర్ల తరపున సలహాలు, సూచనలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. మూడు రోజులపాటు జరిగే ఈ ప్రాపర్టీలో రెరా అనుమతించిన 100కు పైగా ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి, ఐసీబీసీ చైర్మన్ శేఖర్‌రెడ్డి, క్రెడాయ్ ప్రతినిధులు గుమ్మి రాంరెడ్డి, రామకృష్ణారావు, జైదీప్‌రెడ్డి, జగన్నాథరావు, కొత్తపల్లి రాంబాబు, బీ ప్రదీప్‌రెడ్డి, అధ్యక్షుడు పాల్గొన్నారు.

# వచ్చే గురు లేదా శుక్రవారాల్లో

## లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్.!

**హైదరాబాద్ :** వచ్చే గురు లేదా శుక్రవారం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పరిశీలన కోసం కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం జమ్మూకశ్మీర్‌కు వెళ్లనుంది. సోమవారం నుంచి బుధవారం కేంద్ర ఎన్నికల బృందం జమ్మూకశ్మీర్‌లో పర్యటించనుంది. బుధవారం జమ్మూకశ్మీర్ పర్యటన ముగియగానే గురు లేదా శుక్రవారం ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. ఈ ఏడాది సెప్టెంబర్‌లోగా జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు సూచించింది. దాంతో జమ్మూకశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికలతోపాటే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కూడా సాధ్యమో కాదో పరిశీలించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం కోరింది. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి బుధవారం వరకు కేంద్ర ఎన్నికల సంఘం జమ్మూకశ్మీర్‌లో పర్యటించనుంది. ఎన్నికల షెడ్యూల్



విడుదలవడంతోనే దేశవ్యాప్తంగా ఎలక్షన్ కోడ్ అమల్లోకి రానుంది. కాబట్టి పార్టీలు, ప్రభుత్వాలు హామీలు ఇవ్వడంగానీ, ప్రాజెక్టులు ప్రారంభించడంగానీ ఈలోపే యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాల్సి ఉంటుంది. కాగా జమ్మూకశ్మీర్లో చివరగా 2014లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత కేంద్రం జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ని రద్దుచేసింది. రాష్ట్రాన్ని జమ్మూకశ్మీర్, లఢఖ్ అనే రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది.

అయితే, ఆర్టికల్ 370 రద్దును సవాల్ చేస్తూ కుప్పలుతెప్పలుగా దాఖలైన పిటిషన్‌లపై సుప్రీంకోర్టు గత ఏడాది డిసెంబర్ విచారణ జరిపింది. జమ్మూకశ్మీర్‌లో 2024 సెప్టెంబర్‌లోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి సూచించింది. కేంద్ర ప్రభుత్వ ఆర్టికల్ 370 రద్దు నిర్ణయాన్ని సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. అదేవిధంగా సాధ్యమైనంత త్వరగా జమ్మూకశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించాలని కేంద్రానికి సూచించింది.

# లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ

## : మాయావతి

**హైదరాబాద్ :** లోక్‌సభ ఎన్నికలపై బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి కీలక ప్రకటన చేశారు. త్వరలో జరుగబోయే ఎన్నికల్లో ఆ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆమె ప్రకటించారు. దీంతో థర్డ్ ఫ్రంట్, ఇతర పార్టీలతో పొత్తులపై సాగుతున్న ఊహాగానాలకు తెరదించారు. పార్లమెంట్



ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు సోషల్ మీడియా ద్వారా మాయావతి ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికల్లో బీఎస్పీ పూర్తి సన్నద్ధతతో, బలంతో ఎన్నికల్లో పోరాడుతోందని మాయావతి స్పష్టం చేశారు. ఎన్నికల్లో కూటమి, థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు పుకార్లపై తప్పుడు వార్తలు ప్రసారం చేస్తూ మీడియా తన విశ్వసనీయతను కోల్పోకూడదని.. ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలన్నారు. అయితే రకరకాల పుకార్లు పుట్టిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. బహుజనుల ప్రయోజనాల దృష్ట్యా ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలని బీఎస్పీ దృఢ నిర్ణయం తీసుకుందన్నారు.

### విమెన్స్‌డే సందర్భంగా జొమాటో సరికొత్త నిర్ణయం.. మహిళా ఉద్యోగులకు కుర్తా యూనిఫాం

**హైదరాబాద్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమా టో సరికొత్త నిర్ణయం తీసుకుంది. సంస్థలో పనిచేస్తున్న డెలివరీ విమెన్‌కు కొత్త డ్రెస్ కోడ్‌ను ప్రకటించింది.



వారికి సౌకర్యంగా ఉండేందుకు టీషర్ట్‌కు బదులు కుర్తాలను అందించింది. ఇకపై యూనిఫాంలో భాగ ంగా కచ్చితంగా టీషర్ట్ ధరించాలనే నియ మం ఏమీ లేదని స్పష్టం చేసింది. టీషర్ట్‌కు బదులు ఎరుపు రంగు కుర్తాను ఎంచు కోవచ్చని వెల్లడి ంచింది. చాలా మంది మ హిళా డెలివరీ ఉద్యోగులు టీషర్ట్ అసౌ కర్యంగా ఉందనే అభిప్రాయం వ్యక్తం చేయ డంతో ఈ నిర్ణయం తీసు కున్నట్లు సంస్థ తెలి పింది. ఈ మేరకు మహిళా ఉద్యోగులు కొత్త యూనిఫాం ధరించి ఫొటో షూట్‌లో పాల్గొ న్న వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసి ంది. కొత్త యూ ఫాంపై మహిళా ఉద్యో గులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జొ మాటో నిర్ణయంపై పలువురు నెటిజన్లు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు.

### టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో శ్రీవారి దర్శనం



**తిరుమల :** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు దివ్యక్షేత్రానికి తరలివస్తున్నారు. దీంతో 15 కంపార్టుమెంట్లు నిండిపోగా టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధి కారులు వివరించారు. నిన్న స్వామివారిని 63,831 మంది దర్శించుకోగా 25,367 మంది భక్తులు తలనీలాలు సమర్పించు కు న్నారు. భక్తులు సమర్పించుకున్న కాను కల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.36 కోట్లు వచ్చిందన్నారు. పురుషామృగ వాహ నంపై సోమస్కందమూర్తి విహారంతిరుపతి కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కామాక్షి సమేత సోమస్కందమూర్తి పురుషామృగ వాహనంపై పురవీధుల్లో విహ రించారు. అర్ధరాత్రి 12 నుంచి ఉదయం 4 గంటల వరకు లింగోద్భవకాల అభిషేకం నిర్వహించారు. ఉదయం సుప్రభాతం అనంతరం అభిషేకం చేశారు.

### తిరుమలలో ఆ నాలుగు రోజులు ఆర్జిత సేవలు రద్దు

**తిరుమల :** శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల సందర్భంగా తిరుమలలో నాలుగురోజుల పాటు పలు సేవలను రద్దు చేశారు. మార్చి 20 నుంచి 24వ తేదీ వరకు జరుగనున్న తెప్పోత్సవాల సందర్భంగా మార్చి 20, 21 వ తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, మార్చి 22, 23, 24వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మో



త్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. ప్రతిరోజు రాత్రి 7 నుంచి 8 గంటల వరకు పుష్కరిణిలో స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని వివరించారు. తొలిరోజు మార్చి 20న శ్రీ సీతా లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి తెప్పలపై పుష్కరిణి మూడు చుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేయనున్నారని వెల్లడించారు.

### వనదుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే

**మెదక్ :** ఏడుపాయల జాతర సందర్భంగా వనదుర్గ భవాని అమ్మవారిని నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శనివారం మధ్యాహ్నం దర్శించుకున్నారు. ఎమ్మెల్యే ప్ర



త్యేక పూజలు నిర్వహించి, తన మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి సభ్యులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

# హ్యుండాయ్ క్రెటా ఎన్ లైన్ ఆవిష్కరణకు ముహూర్తం ఖరారు..

## ఇవీ డిటైల్స్..!



**న్యూఢిల్లీ :**దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్స్ ఇండియా తన ఎస్‌యూవీ క్రెటా ఎన్ లైన్ కారును ఈ నెల 11న భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఈ నేపథ్యంలో హ్యుండాయ్ డీలర్ల వద్దకు క్రెటా ఎన్ లైన్ కార్లు వచ్చి చేరుతున్నాయి. ఆసక్తి గల కస్టమర్లు రూ.25 వేలు టోకెన్ సొమ్ము చెల్లించి 2024 క్రెటా ఎన్ లైన్ బుక్ చేసుకోవచ్చు. కస్టమర్లు ఆన్‌లైన్‌లోగానీ, హ్యుండాయ్ సిగ్నేచర్ డీలర్‌షిప్‌ల వద్ద గానీ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. 2024 హ్యుండాయ్ క్రెటా కారు ధరలు రూ.11 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.20.15 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు ధర పలుకు తాయి. అయితే, క్రెటా ఎన్ లైన్ కార్ల ధరలు సుమారు రూ.19-20 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతాయని భావిస్తున్నారు.డబ్ల్యూఆర్‌సీ కార్ల స్ఫూర్తితో క్రెటా ఎన్ లైన్ డిజైన్ చేసినట్లు హ్యుండాయ్ తెలిపింది. ఎన్ లైన్ ఎంబ్లమ్‌తోపాటు న్యూ స్పోర్టీ ఫ్రంట్ గ్రిల్లె, రెడ్ అసెంట్స్‌తోపాటు అగ్రెస్సివ్ ఫ్రంట్ బంపర్, న్యూ సైడ్ స్కర్ట్స్, ఎన్ లైన్ బ్యాడ్జింగ్‌తోపాటు 18-అంగుళాల డైమండ్ కట్ అల్లాయ్ వీల్స్, రెడ్ ఫ్రంట్ బ్రేక్ కాలిపర్స్ జత చేశారు.


స్పోర్టీ డిజైన్‌తో రేర్‌లో ట్విన్ టిప్ ఎగ్జాస్ట్, స్టాండర్డ్ క్రెటా కంటే స్పోర్టియర్‌గా, రాస్పియర్‌గా ఉంటుంది. హ్యాండిల్ బెటర్ కోసం సస్పెన్షన్ సెటప్ ఉంటుంది.42 స్టాండర్డ్ సేఫ్టీ ఫీచర్లు, 70కి పైగా అడ్వాన్స్‌డ్ సేఫ్టీ ఫీచర్లతో హ్యుం డాయ్ క్రెటా ఎన్ లైన్ వస్తున్నది. హిల్ అసిస్ట్ కంట్రోల్, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, ఆటో హోల్డ్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, 6-ఎయిర్ బ్యాగ్స్, 360-డిగ్రీ పార్కింగ్ కెమెరా తదితర ఫీచర్లు ఉంటాయి. హ్యుండాయ్ క్రెటా ఎన్ లైన్ కారు 1.5 లీటర్ల టర్బో చార్జ్‌డ్ పెట్రోల్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ ఇంజిన్ 5500 ఆర్పీఎం వద్ద గరిష్టంగా 158 బీహెచ్‌పీ విద్యుత్, 1500-3500 ఆర్పీఎం వద్ద 253 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఇంజిన్ గేర్‌బాక్స్ 6-స్పీడ్ యూనిట్ లేదా 7-స్పీడ్ డ్యుయల్ క్లచ్ యూనిట్ ఉంటుంది. ఇప్పటికైతే క్రెటా ఎన్ లైన్ ఇంజిన్ 7-స్పీడ్ డీసీటీతో వస్తున్నది.హ్యుండాయ్ క్రెటా ఎన్ లైన్ ఇంటీరియర్ డిజైన్ మరింత స్పోర్టీ టచెస్ కలిగి ఉంటుంది. త్రీ-స్పోక్ స్టీరింగ్ వీల్ అండ్ గేర్ లివర్ విత్ లెదర్ రాప్డ్ రెడ్ స్టిచింగ్ ఉంటుంది. ఎంపిక చేసిన ఎన్-లైన్ వర్షన్లలో మాత్రమే న్యూ గేర్ లివర్ అమరుస్తారు. ఇంటీరియర్ సెటప్ బ్లాక్ అండ్ రెడ్ థీమ్‌తో ఫినిష్ చేశారు. డాష్ బోర్డు సైతం రెడ్ బెజెల్‌తోపాటు ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ ఉంటుందని భావిస్తున్నారు.

# ఎక్స్ టీవీ యాప్‌ను తీసుకురాబోతున్న ఎలాన్ మస్క్..!

## యూట్యూబ్‌కి పోటీగా..!

**న్యూఢిల్లీ :**ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ శనివారం కీలక ప్రకటన చేశారు. త్వరలో ఎక్స్ టీవీ యాప్‌ను లాంచ్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. గతంలో ట్విట్టర్ పేరును ఎక్స్‌గా మార్చిన విషయం తెలిసిందే. అమెజాన్, శాంసంగ్ యూజర్లు ఎక్కువ నిడివి ఉన్న వీడియోలు చూసేందుకు వీలుగా ఈ యాప్‌ను లాంచ్ చేయబోతున్నట్లుగా మస్క్ వెల్లడించారు. ఓ సోషల్‌మీడియా యూజర్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు.ఎలాన్ మస్క్ టీవీ యాప్ రెండు కంపెనీలతో భాగస్వామ్యం కలిగి ఉన్నది. ఎలాన్ మస్క్ తీసుకురాబోయే ఎక్స్ టీవీ యాప్ య్యూటూబ్‌తో పోటీ పడనుందని భావిస్తున్నారు. ఎక్స్ టీవీ యాప్ వచ్చేవారం విడుదలవనున్నది. ఈ యాప్ యూట్యూబ్‌ను పోలి ఉండనున్నది. ఎలోన్ మస్క్ ఎక్స్ యాప్‌కు చెందిన వీడియోలను టీవీ యాప్ ద్వారా టీవీకి పంపాలని యోచిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఎలాన్ మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన నాటి నుంచి సమూలంగా మార్పులను చేస్తూ వస్తున్నారు. ట్విట్టర్‌ను ఎక్స్‌గా మార్చారు.

అలాగే, ఎక్స్‌ను ప్రస్తుతం ఎవ్రీథింగ్ యాప్‌గా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఫోన్ నంబర్‌తో సంబంధం లేకుండా ఎక్స్ నుంచి నేరుగా ఆడియో, వీడియో కాల్స్ చేసుకునే ఫీచర్‌ను సైతం అందుబాటులోకి తీసుకువచ్చారు.కొద్దిరోజుల కింద న్యూస్ ఛానెల్‌కు చెందిన ప్రముఖ యాంకర్‌తో ఒప్పందం చేసుకున్నారు. యూట్యూబ్‌కి పోటీగా ఎలాన్ మస్క్ ఎక్స్ టీవీ యాప్‌ను విడుదల చేయనుండగా.. అయితే, తీవ్రమైన పోటీని ఎదుర్కోవాల్సి రానున్నది.



ప్రపంచవ్యాప్తంగా అన్ని స్మార్ట్ డివైజెస్‌లో యూట్యూబ్ డిఫాల్ట్‌గా వస్తున్నది.

# భారీగా పెరగనున్న బ్యాంక్ ఉద్యోగుల వేతనాలు..

## ఎంతంటే?

**న్యూఢిల్లీ :** బ్యాంక్ ఉద్యోగుల వేతనాలు భారీగా పెరగనున్నాయి. వార్షిక జీతాన్ని 17 శాతం పెంచే ప్రతిపాదనకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ), బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్లు శుక్రవారం ఒక అంగీకారానికి వచ్చాయి. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోని 8 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం కల్పించే ఈ పెంపుతో బ్యాంక్‌లపై ఏడాదికి రూ. 8,284 కోట్ల భారం పడుతుంది. 2022 నవంబర్ నుంచి అమలయ్యేలా ఈ పెంపుదల ఉంటుందని ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ వెల్లడించింది. వివరాలు:కొత్త వేతన ఒప్పందం ప్రకారం 8088 పాయింట్ల డీఏను, ఆపై వచ్చినదానిని విలీనపర్చిన తర్వాత కొత్త పే స్కేల్స్‌ను నిర్ణయించారు. -మహిళా ఉద్యోగులందరూ మెడికల్ సర్టిఫికేట్ సమర్పించాల్సిన అవసరం లేకుండానే నెలకు ఒక రోజు సిక్ లీవ్ తీసుకోవచ్చు.రిటైర్‌మెంట్ లేదా సర్వీసులో ఉండగా మరణిస్తే ఆ సమయానికి 255 రోజుల వరకూ ప్రివిలేజ్ లీవ్‌లను నగదుగా తీసుకోవచ్చు.రిటైర్డ్ ఉద్యోగులకు ఇస్తున్న పెన్షన్/ఫ్యామిలీ పెన్షన్‌కు అదనంగా మంత్లీ ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని చెల్లిస్తారు.ఐదు రోజులే పనిఅలాగే శనివారాలన్నింటికీ సెలవులుగా గుర్తించేందుకు అంగీకరించినట్టు తెలిపింది. అయితే 5 రోజుల పనిదినాలపై ప్రభుత్వ అంగీకారం కోసం చూస్తున్నట్టు పేర్కొంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వ నోటిఫికేషన్ వెలువడిన తర్వాత పనిగంటల సవరణ ఉంటుందని కాన్ఫడరేషన్ వివరించింది. వేతన ఒప్పందంపై



పీఎస్‌యూ బ్యాంక్ యాజమాన్యాల అసోసియేషన్ ఐబీఏ, ఉద్యోగుల యూనియన్లు యూఎఫ్‌బీయూ, ఏఐబీవోఏ, ఏఐబీఏఎస్‌ఎం, బీకేఎస్‌ఎంలు సంతకాలు చేసినట్టు ఐబీఏ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ మెహతా ట్వీట్ చేశారు.

# క్రైం బ్రాంచ్‌లో వైద్యురాలి మృతదేహం..

## సూసైడ్ నోట్‌లో పోలీస్ అధికారి పేరు

**అహ్మదాబాద్ :** పోలీస్ క్రైం బ్రాంచ్ కార్యాలయంలో ఒక వైద్యురాలి మృతదేహాన్ని గుర్తించారు. ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుసుకున్నారు. లేడీ డాక్టర్ సూసైడ్ నోట్‌లో ఒక పోలీస్ అధికారి పేరు ఉందని పోలీసులు వెల్లడించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. బుధవారం అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ కార్యాలయంలోని బెంచ్‌పై ఒక మహిళ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. సమీపంలో సిరంజ్‌లు ఉండటంతో విష ఇంజక్షన్ ద్వారా ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానించారు. మృతురాలిని డాక్టర్ వైశాలి జోషిగా గుర్తించారు. పీజీ రెసిడెంట్ డాక్టర్ అయిన ఆమె అహ్మదాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తున్నట్లు తెలుసుకున్నారు. కాగా, డాక్టర్ వైశాలి బ్యాగ్‌లో 15 పేజీల సూసైడ్ నోట్‌ను పోలీసులు కనుగొన్నారు. క్రైమ్ బ్రాంచ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ వీకే ఖచర్ పేరు అందులో ఉందని తెలిపారు. ఐదేళ్లుగా సంబంధం ఉన్న ఆ పోలీస్ అధికారి తీరుతో విసుగు చెంది జీవితాన్ని ముగించుకుంటున్నట్లు ఆ లేఖలో రాసి ఉందన్నారు. ఆర్థిక నేరాల నిరోధక విభాగంలో ఆ అధికారి విధులు నిర్వహిస్తున్నాడని, ఈ నేపథ్యంలో అక్కడి బెంచ్‌పై డాక్టర్ వైశాలి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.



## చిన్నమొత్తాలపై వడ్డీ యథాతథం..

### లఎలాంటి మార్పులు లేవన్న కేంద్రం



**న్యూఢిల్లీ :** చిన్నమొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను శుక్రవారం కేంద్ర ప్రభుత్వం యథాతథంగానే ఉంచాలని నిర్ణయించింది. ఏప్రిల్ 1తో మొదలయ్యే త్రైమాసికానికిగాను ఆయా స్కీములపై వడ్డీరేట్లలో ఎలాంటి మార్పులు ఉండబోవని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. దీంతో జూన్ 30 వరకు వడ్డీరేట్లు ఎక్కడివక్కడే ఉండనున్నాయి. కాగా, ప్రస్తుతం సుకన్య సమృద్ధి స్కీం వడ్డీరేటు 8.2 శాతంగా ఉన్నది. అలాగే మూడేండ్ల టర్మ్ డిపాజిట్‌పై వడ్డీరేటు 7.1 శాతం.ఇక ఎంతో ప్రజాదరణ కలిగిన పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)పై 7.1 శాతం, సేవింగ్స్ డిపాజిట్లకు 4 శాతం చొప్పున వడ్డీరేట్లు చెల్లిస్తున్నారు. కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ)కు 7.5 శాతంగా, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్‌ఎస్‌సీ)పై 7.7 శాతంగా వడ్డీరేట్లున్నాయి. మంత్లీ ఇన్‌కమ్ స్కీం వడ్డీరేటు 7.4 శాతం. ఎక్కువగా పోస్టాఫీసుల ద్వారా నడుస్తున్న ఈ చిన్నమొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను కేంద్ర ప్రభుత్వం ప్రతీ మూడు నెలలకోసారి సమీక్షిస్తుందన్న విషయం తెలిసిందే.

## ఇన్ఫోసిస్‌లో సుధా మూర్తి వాటా 5,600 కోట్లు



**న్యూఢిల్లీ :** తాజాగా రాజ్యసభకు నామినేట్ అయిన సుధా మూర్తికి ఐటీ దిగ్గ జం ఇన్ఫోసిస్‌లో రూ.5,600 కోట్ల విలు వైన 0.83 శాతం వాటా ఉన్నది. ఇన్ఫీ సహ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి సతీమణి సుధా మూర్తి దాతృత్వ కార్యక్రమాలు నిర్వహిస్తూ, వివిధ అం శాలపై పలు పుస్తకాలు సైతం రాశారు. మూర్తి ట్రస్ట్‌కు చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. బీఎస్ఈకి ఇన్ఫోసిస్ సమర్పించిన షేర్‌హోల్డింగ్ వివరాల ప్రకారం సుధా మూర్తికి కంపెనీలో 3.45 కోట్ల షేర్లు ఉన్నాయి.గురువారంనాటి ఇన్ఫోసిస్ షేరు ముగింపు ధర రూ.1,695 మేరకు వాటి విలువ రూ.5,586.66 కోట్లు. నారాయణ మూర్తికి రూ.2,691 కోట్ల విలువైన 1.66 కోట్ల ఈక్విటీ షేర్లు ఉన్నాయి. మూర్తి దంపతుల కుమార్తె, బ్రిటన్ ప్రధాని రిషిసునక్ సతీమణి అక్షతా మూర్తికి ఇన్ఫోసిస్‌లో 1.07 శాతం వాటా (3.9 కోట్ల షేర్లు), కుమారుడు రోహన్ మూర్తికి 1.67 శాతం వాటా (6.08 కోట్ల షేర్లు) ఉన్నది.

## కేంద్రమంత్రి అనుప్రియ పటేల్‌కు జెడ్ కేటగిరి భద్రత..!



**న్యూఢిల్లీ :** వచ్చే లోక్‌సభ ఎన్నికలకు ముందు హోం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. అప్నాదళ్ (ఎస్) నేత, కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్‌కు జెడ్ కేటగిరీ భద్రత కల్పించినట్లు తెలుస్తున్నది. అంతకుముందు ఆమెకు వై కేటగిరీ భద్రత ఉండేది. ప్రస్తుతం హోం మంత్రిత్వ శాఖ ఆమె భద్రతను జెడ్ కేటగిరీకి పెంచింది.

జెడ్ కేటగిరీలో 22 మంది సిబ్బంది ఉంటారు. ఇందులో నలుగురు నుంచి ఆరుగురు ఎన్ఎస్‌జీ కమాండోలు, పోలీసులు ఉంటారు. ఈ భద్రతను ఢిల్లీ పోలీసులు, ఐటీబీపీ, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిని కేటాయిస్తారు. భద్రతను పెంచుతూ హోం మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే, అనుప్రియ పటేల్ భద్రత పెంపుపై ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటించలేదు.

## అరుణాచల్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నబామ్ టుకీ రాజీనామా..



**అరుణాచల్ ప్రదేశ్ :**అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నబామ్ టుకీ రాజీనామా చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి బీజేపీలో చేరడంతో.. అందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటున్నట్లు నబామ్ టుకీ తెలిపారు.ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను ఆలిండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయానికి పంపించారు. బీజేపీలో చేరిన ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీ మారకుండా నిలువరించలేకపోయినందుకు నైతిక బాధ్యత వహిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నబామ్ టుకీ రాజీనామా చేశారని ఆ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గ్యామార్ తానా చెప్పారు.ఈ నెల మొదట్లో సీనియర్ ఎమ్మెల్యే, అరుణాచల్ కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత లోంబో తాయెంగ్ బీజేపీలో చేరారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ఈస్ట్ సియాంగ్ జిల్లాలోని మెబో నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతకుముందు అంటే ఫిబ్రవరిలో నినాంగ్ ఎరింగ్, వాంగ్లిన్ లొవాంగ్‌డాంగ్ కూడా కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరారు.

## పాకిస్థాన్ 14వ అధ్యక్షుడిగా ఆసిఫ్ అలీ జర్దారీ



**న్యూఢిల్లీ :** పాకిస్థాన్ దేశానికి 14వ అధ్యక్షుడిగా పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ సహ వ్యవస్థాపకుడు ఆసిఫ్ అలీ జర్దారీ ఎన్నికయ్యారు. జర్దారీ పాకిస్థాన్ అధ్యక్షుడిగా ఎంపిక కావడం ఇది రెండోసారి. పీపీపీ, పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ సంయుక్తంగా పాకి స్థాన్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. అధికార కూటమి తరఫున 68 ఏళ్ల ఆసిఫ్ అలీ జర్దారీ అధ్యక్ష పదవికి బరిలో నిలిచారు.జర్దారీ ప్రత్యర్థిగా సున్నీ ఇత్తేహద్ కౌన్సిల్ పార్టీకి చెందిన 75 ఏళ్ల మహ్మద్ ఖాన్ అచక్‌జాయ్ అధ్యక్ష పదవికి పోటీపడ్డారు. ఈ సంద ర్భంగా జరిగిన ఓటింగ్‌లో ఆసిఫ్ అలీ జర్దారీకి 255 ఓట్లు వచ్చాయి. ఆయన ప్రత్యర్థి మహ్మద్ ఖాన్‌కు 119 ఓట్లు పడ్డాయి. వ్యాపారం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన జర్దారీ పాకిస్తాన్ మాజీ ప్రధాని బెనజీర్ భుట్టో భర్త. పాకిస్థాన్ 13వ అధ్యక్షుడు ఆరిఫ్ అల్వీ పదవీకాలం గత ఏడాదితో ముగియడంతో నూతన అధ్యక్షుడిని ఎన్నుకున్నారు.జర్దారీ గతంలో 2008 నుంచి 2013 వరకు పాకిస్థాన్ అధ్యక్షుడిగా పనిచేశారు. పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ ఎన్నికలు ఆలస్యం ఆలస్యమయ్యాయి.

# పెళ్లి పీటలు ఎక్కబోతున్న 'బంగారం' హీరోయిన్

గతేడాది లాగే ఈ ఏడాది కూడా పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. ఇప్పటికే 2024లో పలువురు బాలీవుడ్ తారలు వివాహబంధంతో ఒక్కటవ్వగా.. తాజాగా మరో నటి పెళ్లి చేసుకునేందుకు రెడీ అయిపోయింది. తెలుగులో బంగారం, వాన సినిమాలతో మెప్పించిన మీరా చోప్రా త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతుంది. ముంబైకి చెందిన రక్షిత్ అనే ప్రముఖ వ్యాపారవేత్తతో మీరా ఏడడుగులు వేయనుంది. గత కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్న ఈ జంట పెద్దల సమక్షంలో ఒక్కటి కాబోతుంది. తాజాగా ఈ వేడుకకు సంబంధించిన డేట్స్ కూడా వచ్చేశాయి.

మార్చి 12న రాజస్థాన్ జైపూర్ లోని బ్యూనా విస్తా లగ్జరీ గార్డెన్ రిసార్ట్స్‌లో వీరి పెళ్లి జరగనుండగా.. కేవలం కుటుంబసభ్యులు, పలువురు బంధుమిత్రులు మాత్రమే హాజరు కానున్నారు. ఈ పెళ్లి వేడుక రెండు రోజులు జరుగనుండగా.. మార్చి 11న మెహందీ ఫంక్షన్, సాయంత్రం సంగీత్, మార్చి 12వ రోజు సాయంత్రం పెళ్లి, రాత్రికి రిసెప్షన్ జరగ నుంది. మీరా చోప్రా 2016లో '1920: లండన్న చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 'గ్యాంగ్ ఆఫ్ గోస్ట్స్', 'సెక్షన్ 375న లో సినిమాల్లో కనిపించింది. అంతే కాకుండా తెలు గులోపవన్ కల్యాణ్ సరసన బంగారం, వినయ్ రాయ్ సరసన వానా చిత్రంలో నటించింది. ప్రస్తుతం మీరా సఫేద్ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది.





# ముంబై మెట్రోలో డ్యాన్స్ చేసిన నోరా ఫతేహి.. వీడియో.!

బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. నటిగా, డ్యాన్సర్‌గా సూపర్ పాపులారిటీ సంపాదించుకుంది ఈ కెనడియన్ సుందరి. భాషతో సంబంధం లేకుండా తెలుగు, తమిళం, హిందీ, మలయాళం భాషల్లో సినిమాలు చేస్తూ.. కోట్లాదిమంది ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. అయితే ఈ భామకు సోషల్ మీడియాలో కోట్లాదిమంది ఫ్యాన్ ఉన్నారన్న విషయం తెలిసిందే. ఈ భామకు సంబంధించి సోషల్ మీడియాలో పోస్ట్ వచ్చిందంటే చాలు నెటిజన్లకు నిద్రపట్టడం కష్టమే. అయితే తాజాగా ఓ సినిమా ప్రమోషన్స్‌లో పాల్గోన్న నోరా మెట్రోలో డ్యాన్స్ చేసింది. బాలీవుడ్ నటులు ప్రతీక్ గాంధీ,

దివ్యేందు శర్మ, నోరా ఫతేహి, అవినాష్ తివారీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం మడ్‌గావ్ ఎక్స్‌ప్రెస్ ఈ సినిమా మార్చి 22న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో మేకర్స్ ప్రమోషన్స్ వేగం పెంచారు. ఇక ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ముంబై మెట్రోలో వెళ్లిన నోరా ఫతేహి అక్కడి ప్రయాణికులతో కలిసి మూవీలో పాటకు డ్యాన్స్ చేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట చక్కర్లు కొడుతుంది.



# 'వెట్టయాన్' కోసం హైదరాబాద్ వస్తున్నా రజినీకాంత్




సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వెట్టయాన్'. తెలుగులో వేటగాడు అని వస్తున్న ఈ సినిమాకు జై భీమ్ ఫేమ్ టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వం వహిస్తున్నాడు. అమితాబ్, ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, రితికా సింగ్, దుషారా విజయన్ ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇక ఈ సినిమా ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. రీసెంట్‌గా ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో షూటింగ్ కంప్లీట్ చేసుకున్న 'వెట్టయాన్' టీమ్ తాజాగా హైదరాబాద్‌కు షిఫ్ట్ అయ్యింది. ఇక 75% షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభంకాగా.. ఈ షూటింగ్‌లో పాల్గోనడానికి రజినీకాంత్ చెన్నై నుంచి హైదరాబాద్ బయలుదేరారు. ఇక చెన్నై నుంచి హైదరాబాద్‌కు బయలుదేరుతుండగా తలైవా ఎయిర్ పోర్ట్ ఉన్నవీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. రజినీకాంత్ సినిమాల విషయానికి వస్తే.. గత నెల 'లాల్ సలామ్' అంటూ ప్రేక్షకుల ముందుకు రాగా ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా మిగిలింది. ఈ సినిమా అనంతరం టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వంలో 'వెట్టయాన్' చేస్తున్న రజినీ తర్వాత లియో దర్శకుడు లోకేష్ నటించనున్నారు.

# ఎట్టకేలకు రిలీజైన పృథ్వీరాజ్ 'ది గోట్ లైఫ్' ట్రైలర్


సలార్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న తాజా చిత్రం "ది గోట్ లైఫ్" (ఆడు జీవితం). ఈ సినిమాకు అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ దర్శకత్వం వహిస్తుండగా.. అమలాపాల్, కేఆర్ గోకుల్, జిమ్మీ జీన్ లూయిస్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ రచయిత బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈ సినిమా వస్తుండగా.. మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్




విడుదల చేయగా ప్రపంచవ్యాప్తంగా మంచి ఆదరణ లభించింది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. 1990లో జీవనోపాధి కోసం కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడు అక్కడ ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నాడు అనేది సినిమా స్టోరీ. సర్వైవల్ అడ్వెంచర్‌గా వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ప్రస్తుతం యూట్యూబ్‌లో దూసుకుపోతుంది. ఇక ఈ సినిమా పూర్తిగా ఎడారిలో తెరకెక్కిన సాధించింది.

# ఫ్యాన్స్‌కు షాకింగ్ న్యూస్..

## ఓటీటీ కంటే ముందే టీవీల్లోకి వచ్చేస్తున్న హనుమాన్




ఈ ఏడాది సంక్రాంతికి రిలీజైన హనుమాన్ సినిమా సంచలన హిట్ అందుకుంది. సూపర్ స్టార్ మహేశ్‌బాబు సినిమాతో పోటీ పడి మరీ సంక్రాంతి విన్నర్‌గా నిలిచింది. ఈ సినిమాను థియేటర్‌లో మిస్ అయిన ఆడియన్స్ ఓటీటీలోకి ఎప్పుడెప్పుడు వస్తుందా? అని ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ సినిమా మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న ఓటీటీలోకి వచ్చేస్తుందని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. కానీ ఈ సినిమా ఓటీటీలోకి మాత్రం రాలేదు. దీంతో డిసప్పాయింట్ అయిన ప్రేక్షకులకు ఇప్పుడు షాకింగ్ అప్‌డేట్ వచ్చింది. హనుమాన్ మూవీ ఓటీటీలో కంటే కూడా ముందుగా టీవీలో టెలికాస్ట్ కానుంది. కలర్స్ సినిప్లెక్స్ హనుమాన్ సినిమా మార్చి 16వ తేదీన రాత్రి 8 గంటలకు ప్రసారం కానుంది. కేవలం హిందీలో మాత్రమే ఈ సినిమా టెలికాస్ట్ అవుతుంది. అదే సమయంలో జియో సినిమాలోనూ హిందీ వర్షన్ స్ట్రీమింగ్ కానుంది. దీనికి సంబంధించిన వివరాలను కలర్స్ సినీ ప్లెక్స్ సంస్థ ట్విట్టర్ (ఎక్స్)లో వెల్లడించింది. ఇదే విషయాన్ని డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కూడా ట్వీట్ కూడా చేశా డు. ప్రశాంత్ వర్మ డైరెక్షన్‌లో తేజా సజ్జా హీరోగా నటించిన హనుమాన్ సినిమా జనవరి 12వ తేదీన సంక్రాంతి కానుకగా విడుద లయ్యింది. 40 కోట్లతో తెరకెక్కించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 330 కోట్లకు పైగా కలెక్షన్లను రాబట్టింది. అయితే ఈ సినిమాకు థియేటర్స్‌లో వచ్చిన రెస్పాన్స్ చూసి 50 రోజుల తర్వాతే ఈ సినిమాను ఓటీటీలోకి తీసుకురావాలని మేకర్స్ భావించారు. ఈ క్రమంలోనే మార్చి 2వ తేదీన హనుమాన్ సినిమా ఓటీటీలోకి వస్తుందని అనుకున్నారు.

కానీ మహాశివరాత్రి దగ్గరలోనే ఉండటంతో మార్చి 8న హనుమాన్ ఓటీటీలోకి వస్తుందని ప్రచారం జరిగింది. కానీ ఓటీటీ రైట్స్ దక్కించుకున్న జీ5 సంస్థ నుంచి ఎలాంటి అప్‌డేట్ రాలేదు. దీంతో అసహనానికి లోనైన ఫ్యాన్స్.. హనుమాన్ సినిమాను ఓటీటీలోకి ఎప్పుడు తీసుకొస్తారని జీ5 సంస్థను ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ప్రశ్నించగా.. దీనిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పింది. దీంతో ఫ్యాన్స్ డిసప్పాయింట్ అయ్యారు. ఇలాంటి తరుణంలో ఓటీటీ కంటే ముందే టీవీలో టెలికాస్ట్ అవుతుండటంతో ఫ్యాన్స్ షాకై పోతున్నారు.

# రూ.2వేల కోట్ల డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో సినీ నిర్మాత అరెస్ట్



అంతర్జాతీయ డ్రగ్స్ దందాలో తమిళనాడుకు చెందిన సినీ నిర్మాత ఏఆర్ జాఫర్ సాదిక్ పోలీసులు అరెస్ట్ చేశారు. రూ.2వేల కోట్ల విలువైన డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో జాఫర్‌ను అరెస్ట్ చేసినట్లు ఎన్‌సీబీ అధికారులు శనివారం వెల్లడించారు.

దేశంలో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టైన విషయం తెలిసిందే. ఢిల్లీ పోలీసులు , ఎన్‌సీబీ అధికారులు గత నెలలో సంయుక్త ఆపరేషన్ చేపట్టి అంతర్జాతీయ డ్రగ్ నెట్‌వర్క్‌ను చేధించారు. ఈ కేసులో ఇప్పటికే అధికారులు కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 50 కిలోల సూడోఎఫెడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దందాలో జాఫర్ సాదిక్ కీలక సూత్రధారిగా గుర్తించిన పోలీసులు అతడి కోసం తీవ్రంగా గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు అతడిని అదుపు లోకి తీసు కున్నట్లు ఎన్‌సీబీ అధికారులు ఇవాళ వెల్లడించారు. కాగా, ఈ డ్రగ్ నెట్‌వర్క్ భారతదేశం, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, మలేషి యాలకు విస్తరించినట్లు పోలీ సులు తెలిపారు. హెల్త్ మిక్స్ పౌడర్, ఎండు కొబ్బరి వంటి ఆహార పదార్థాల ముసుగులో కొన్ని సరకుల ద్వారా దీనిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. గత 3 ఏళ్లలో మొత్తం 45 సరకులు పంపారని, అందులో సుమారు 3,5 00 కిలోల సూడోఎఫెడ్రిన్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. దాని విలువ అంతర్జాతీయ మార్కె ట్‌లో రూ.2000 కోట్లకు పైగా ఉం టుందని చె ప్పారు. అంతేకాదు మొత్తం నెట్‌వర్క్‌ను చేధిం చడానికి ఆయా దేశాల్లో ఉన్న నిందితులను కూడా అరెస్టు చేయడానికి న్యూజి లాండ్, ఆస్ట్రేలి యా అధికారులను సంప్రదించినట్లు పోలీసులువెల్లడించారు. జాఫర్‌ను పార్టీ నుంచి తొలగించిన డీఎంకే సాదిక్ తమిళనాడు అధికార డీఎంకేకి చెందిన వ్యక్తి.

భారీ డ్రగ్ రాకె ట్‌లో ఆయన కీలక పాత్ర ఉన్నట్లు అధి కారులు గుర్తించడంతో.. డీఎంకే సాదిక్‌పై ఇటీవలే చర్యలు తీసు కుంది. క్రమశిక్షణను ఉల్లం ఘించి పార్టీకి చెడ్డపేరు తెచ్చినందుకు గా నూ ఆయన్ని విధుల నుంచి తొలగించింది. పార్టీ ప్రాథమిక సభ్యత్వంతోపాటు ఎన్‌ఆర్‌ఐ విభాగం నుంచి తొలగిస్తున్నట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి దురైమురుగన్ ప్రకటించారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com